


# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

Postal No: 3-78(D)-2026-2028

RNI APTEL 2013/54510


## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 275 పేజీలు - 08 వెల - 05/- గురువారం 01-10-2026


# విజయవాడలో 26,401 కుటుంబాలకు పట్టాలు

పేదల ఆత్మగౌరవానికి ఇది పట్టాభిషేకం అని పేర్కొన్న సీఎం



- విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఇంటి పట్టాల పంపిణీ
- రూ.28,112 కోట్ల విలువైన భూములపై హక్కులు కల్పించిన ప్రభుత్వం
- అభివృద్ధికి గొడ్డలి పార్టీ అడ్డుపడుతోందని తీవ్ర విమర్శలు
- వచ్చే ఏడాదికి పోలవరం పూర్తి చేసి నీళ్లు అందిస్తామని హామీ

**60 వేల కుటుంబాలకు భూ హక్కులు**

కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతోందని, డబుల్ ఇంజన్ సర్కార్‌తో రాష్ట్రంలో అభివృద్ధి జెట్ స్పీడ్‌తో పరుగులు పెడుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ జిల్లాలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతూ, విజయవాడలో 26,401 పేద కుటుంబాలకు ఆయన ఇంటి పట్టాలను పంపిణీ చేశారు. సోమవారం విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో 'పేదలకు పట్టాభిషేకం' పేరిట నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, "విశాఖపట్నంలో 28 వేల మందికి, మంగళగిరిలో 5,800 కుటుంబాలకు ఇప్పటికే పట్టాలు అందజేశాం. ఇప్పుడు విజయవాడలో




26,401 కుటుంబాలకు రూ.28,112 కోట్ల విలువైన 707 ఎకరాల

మిగతాది 2లో

# 'సర్'పై వివాదం వేళ..

## ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం

సర్ పూర్తయిన చోట అదనపు డిక్లరేషన్ అవసరం లేదన్న ఈసీ

- కొత్త ఓటర్లకు తల్లిదండ్రుల వివరాలు అక్కర్లేదు
- తాతలు, నానమ్మల వివరాలూ అవసరం లేదు
- సర్ కొనసాగుతున్న చోట పాత నిబంధనే
- ఫారం-6 ద్వారా కొనసాగనున్న నిరంతర నమోదు




కొత్తగా ఓటరుగా నమోదు చేసుకునే వారికి ఎన్నికల సంఘం (ఈసీ) కీలక మార్పు చేసింది. 'ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ' (సర్) పూర్తయిన 20 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త ఓటర్లు ఇక తల్లిదండ్రులు, తాతలు, నానమ్మల ఓటరు జాబితా వివరాలు సమర్పించాల్సిన అవసరం లేదు. ఈ మేరకు ఫారం-6లో మార్పులు చేసింది. ఇప్పటివరకు కొత్త ఓటరు పేరు ఓటర్ల జాబితాలో చేర్చేందుకు సాధారణ ఫారం-6 సరిపోయేది. అయితే 'సర్' ప్రక్రియ సమయంలో ఫారం-6తో పాటు అదనపు డిక్లరేషన్ తీసుకున్నారు. గతంలో ఉన్న ఓటర్ల జాబితాతో తమ కుటుంబానికి ఉన్న సంబంధాన్ని నిర్ధారించేందుకు తల్లిదండ్రులు లేదా తాతల వివరాలు ఇవ్వాలని అందులో కోరారు.

మిగతా 2లో

# వాణిజ్యం, రక్షణపై మోదీ--ట్రంప్ చర్చ

● వ్యూహాత్మక భాగస్వామ్యంపై చర్చ ● ప్రాంతీయ పరిణామాలపై అభిప్రాయాల మార్పిడి ● ప్రపంచ శాంతి, భద్రతపై చర్చ ● సన్నిహిత సంబంధాలు కొనసాగించేందుకు అంగీకారం



ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ సందర్భంగా భారత్-అమెరికా ద్వైపాక్షిక సంబంధాల్లో కీలకమైన అంశాలపై చర్చించారు. వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల రంగాల్లో ఇరు దేశాల సహకారాన్ని సమీక్షించినట్లు మోదీ తెలిపారు. ట్రంప్‌తో జరిగిన చర్చలు ఫలప్రదంగా సాగాయని మోదీ 'ఎక్స్'లో వెల్లడించారు.

మిగతాది 2లో

## 10.5 లక్షల ఉద్యోగులు..

# 4 కోట్ల ప్రజలు

కరీంనగర్‌లో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రారంభం

- రూ.5 వేల కోట్లతో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం
- కేంద్ర--రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధి పనులు
- పేదలకు నమ్మకం కలిగించేలా ప్రభుత్వ కార్యాలయాలు ఉండాలి



కరీంనగర్, సెప్టెంబరు 30: తెలంగాణలో పూర్తికాలపు ఉద్యోగులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందితో కలిపి 10.5 లక్షల మంది ఉద్యోగులు నాలుగు కోట్ల మంది ప్రజలకు సేవలందిస్తున్నారని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి అన్నారు. కేవలం మూడు శాతం మంది ఉద్యోగులు 95 శాతం ప్రజలకు సేవలందించడం ఎంతో శ్రమ, నిబద్ధతతో కూడుకున్నదని పేర్కొన్నారు. ఉద్యోగులు అంకితభావంతో పనిచేసినప్పుడే పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సమర్థవంతంగా చేరుతాయని చెప్పారు. కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని

మిగతాది 2లో



2

## రాజస్థాన్‌తో ఒప్పందం

# రద్దు చేయండి

● రాజస్థాన్‌కు 800 మెగావాట్ల విద్యుత్ కేటాయింపుపై తీవ్ర అభ్యంతరం ● తెలంగాణ వనరులతో ఇతర రాష్ట్రాలకు విద్యుత్ ఇవ్వడమేంటని ప్రశ్న ● రాష్ట్రంలో రైతులు కరెంట్ కోతలతో ఇబ్బంది పడుతున్నారని ఆరోపణ

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే టి. హరీశ్ రావు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ




# ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..

దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపు

- ఢిల్లీలో ఇండియా కూటమి కీలక సమావేశం
- సీఈసీ రాజీనామా చేయాలని నేతల డిమాండ్
- అక్టోబర్ 2 నుంచి దేశవ్యాప్తంగా 'సేవ్ డెమొక్రసీ' మార్చ్‌లకు పిలుపు

కేంద్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పనితీరును నిరసిస్తూ 'ఇండియా' విపక్ష కూటమి దేశవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని, ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలు నిర్వహించాలని కూటమి డిమాండ్ చేసింది. ఢిల్లీలో ఈరోజు జరిగిన సమావేశంలో

మిగతాది 2లో

# అన్నాడీఎంకేపై

## విజయ్ సంచలన ఆరోపణలు

● ఎంజీఆర్, జయలలిత ఆశయాలకు ఇది ద్రోహం చేయడమేనని విమర్శ ● ధర్మపురి ఉపఎన్నిక ప్రచారంలో పలు సంక్షేమ పథకాలను ప్రకటించిన విజయ్ ● ఆరోపణలు, ప్రత్యారోపణలతో వేడెక్కిన తమిళనాడు ఉపఎన్నిక రాజకీయం



తమిళనాడు ముఖ్యమంత్రి, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు సి. జోసెఫ్ విజయ్, ప్రతిపక్ష అన్నాడీఎంకేపై సంచలన ఆరోపణలు చేశారు. ఒకప్పుడు బీజేపీకి చేరువగా ఉన్న అన్నాడీఎంకే, ప్రస్తుతం ప్రతిపక్ష డీఎంకేకు అనుబంధ సంస్థగా మారిపోయిందని విమర్శించారు. తిరుప్పూర్ జిల్లాలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నిక ప్రచారంలో భాగంగా బుధవారం ఈ వ్యాఖ్యలు చేశారు.

మిగతాది 2లో

## త్వరలో కొత్త

# పార్టీ ప్రకటన!

2

- టీడీపీ, వైసీపీలకు ప్రత్యామ్నాయం అవసరమన్న విజయసాయి
- విశాఖ రాజధాని విషయంలో జగన్ యూటర్న్ తీసుకున్నారని విమర్శ
- అమరావతే ఏపీకి రాజధాని అని వ్యాఖ్య



ఆంధ్రప్రదేశ్‌లో అధికారం కేవలం కమ్మ, క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం

# ఏపీలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

● అక్టోబర్ 10 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం ● అక్టోబర్ 16న తుది ఓటర్ల జాబితా ప్రచురణ



- అర్హులైన ఏ ఒక్క ఓటరు మిగిలిపోకూడదనే ఈ నిర్ణయం
- కొత్త తేదీలపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు ఆదేశం

ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) కార్యక్రమ గడువును భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం

# 10.5 లక్షల ఉద్యోగులు.. 4 కోట్ల ప్రజలు

కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని (ఐడీఓసీ) ముఖ్యమంత్రి



ప్రారంభించారు. సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం జిల్లా అధికారులను ఉద్దేశించి ప్రసంగించారు.
ప్రభుత్వ కార్యాలయాలు పేదలకు నమ్మకం, విశ్వాసం కలిగించేలా ఉండాలని సీఎం అన్నారు. సమస్యలతో, బాధతో కార్యాలయాలకు వచ్చే నిరుపేదలను కుటుంబ సభ్యులుగా భావించి సేవలందించాలని ఉద్యోగులను కోరారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రభుత్వ ఉద్యోగులే కీలక ప్రతినిధులని తెలిపారు.
ఉద్యోగులకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రభుత్వం, ముఖ్యమంత్రి, ప్రధానమంత్రి స్థాయిలో మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా దాని వెనుక ఉద్యోగుల పనితీరు కీలకంగా ఉంటుందని అన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిర్ణయాలు, శాసనాలు, అనుమతులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు చేరవేయడంలో ఉద్యోగుల పాత్ర ముఖ్యమని తెలిపారు.

**ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు**

ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నెలా మొదటి తేదీన వేతనాలు చెల్లిస్తున్నామని సీఎం తెలిపారు. పదోన్నతులు, బదిలీలు, పదవీ విరమణ ప్రయోజనాలు, పీఆర్సీ, ఇతర ప్రయోజనాలు, ఆరోగ్య భద్రతకు సంబంధించిన అంశాలను వీలైనంత వరకు పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు.
ఉద్యోగుల సమస్యలన్నీ పరిష్కారమయ్యాయని చెప్పడం లేదని, ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందిస్తూనే ఉద్యోగుల సమస్యలను కూడా పరిష్కరించుకుంటూ ముందుకు సాగుదామని అన్నారు.

**కేంద్ర సహకారంతో అభివృద్ధి**

కరీంనగర్ జిల్లాలో రూ.944 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించామని, మరికొన్ని పనులకు శంకుస్థాపనలు చేశామని సీఎం తెలిపారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.840 కోట్ల నిధులు సాధించామని చెప్పారు.
రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం సహకరిస్తే ముఖ్యమంత్రిగా అభినందించడంలో ఎలాంటి సంకోచం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నా, మిగతా సమయంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు పరస్పర సహకారంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం సమన్వయంతో ముందుకు సాగుతుందని స్పష్టం చేశారు.

**కంటోన్మెంట్ సమస్యకు పరిష్కారం**

కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే మార్గంలో కంటోన్మెంట్ ప్రాంతం అతిపెద్ద ప్రతిబంధకంగా మారిందని సీఎం తెలిపారు. తాను అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి సమస్యను వివరించానని చెప్పారు. ఆరు నెలల్లోనే కంటోన్మెంట్ పరిధిలో దాదాపు 170 ఎకరాల భూమిని రాష్ట్రానికి అందించారని తెలిపారు.
కంటోన్మెంట్ ప్రాంతంలో దాదాపు రూ.5 వేల కోట్లతో చేపట్టనున్న ఎలివేటెడ్ కారిడార్‌ను ఏడాదిలోపు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని సీఎం వెల్లడించారు. బేగంపేట విమానాశ్రయం రన్‌వే కింద నుంచి రహదారి నిర్మించేందుకు కూడా అనుమతులు సాధించామని తెలిపారు. అభివృద్ధి విషయంలో రాజకీయ సిద్ధాంతాలు వేరైనా పరస్పర సహకారంతో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.
కరీంనగర్ జిల్లాకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు, ఇతర అంశాలపై మరోసారి జిల్లాకు వచ్చి సమగ్రంగా సమీక్ష నిర్వహిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ర్యాంకులు సాధించిన మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థులు

**మహానంది, పల్లె వెలుగు** మహానంది ఫారంలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలకు చెందిన



వి.నిఖిల అనే విద్యార్థినికి యూనివర్సిటీ స్థాయిలో బంగారు పతకం సాధించిందని వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. చవాన్ శ్యామ్ రాజ్ నాయక్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మాట్లాడుతూ.. తమ కళాశాలకు చెందిన వి. నిఖిల 9.3 గ్రేడ్ పాయింట్లతో 13 ప్రభుత్వ అనుబంధ కళాశాలల విద్యార్థుల్లో మొదటి స్థానం సాధించినట్లు తెలిపారు. అంతేకాకుండా బంగారు పతకంతోపాటు రూ. 5 వేల నగదు బహుమతిని గుంటూరులో అధికారులు అందజేశారన్నారు.

**ఐఐటీ పీహెచ్ కి ఐదు మంది విద్యార్థులు ఎంపిక**

మహానంది వ్యవసాయ కళాశాలకు చెందిన 5 మంది







విద్యార్థులు ఐఐటీ (ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ టెక్నాలజీ)కి నేరుగా పీహెచ్ కి ఎంపికయ్యారని అసోసియేట్ డీన్ డాక్టర్. చవాన్ శ్యామ్ రాజ్ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ గీతాశిరీష తెలిపారు. ఇందులో హరికృష్ణ, ఐజయ్య, మోహనమురళీ, శ్రేయ అనే విద్యార్థులకు 2026-27 విద్యాసంవత్సరానికిగాను దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన ఐఐటీ జోద్ పూర్,

**గౌహతిలల్లో పీహెచ్‌కి ప్రవేశం పొందారన్నారు. వీరికి నెలకు రూ. 38 వేల ఉపకార వేతనం అందుతుందన్నారు.**

**అలాగే ఆయేషామున్ని అనే విద్యార్థిని ఇండియన్ ఇన్స్టూట్ ఆఫ్ సైన్సెస్ బెంగుళూరులో ప్రవేశించి నెలకు రూ. 42 వేల వేతనాన్ని అందుకుంటున్నారని తెలిపారు. ఈ విద్యార్థులంతా తమ నాలుగేళ్ల డిగ్రీ విద్య అనంతరం డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్డీలో ప్రవేశాలు పొందారన్నారు.**

**పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షలకు 5 మంది విద్యార్థుల ఎంపిక**

మహానంది వ్యవసాయ కళాశాలకు చెందిన 5 మంది విద్యార్థులు ఐకార్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్టు గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షల్లో, వివిధ కేటగిరీల్లో మంచి ర్యాంకులు సాధించి పెద్దపీట వేశారని తెలిపారు. ఇందులో కీటకశాస్త్ర విభాగంలో కే. భవిత 6వ ర్యాంకు, సోషల్ సైన్స్ విభాగంలో ఆర్. అమృత 8వ ర్యాంకు,అగ్రిబిజినెస్ మేనేజ్మెంట్ విభాగంలో సి. శ్వేత కేటగిరీ 19వ ర్యాంకు, మొక్కల జీవసాంకేతిక విజ్ఞాన విభాగంలో జీ. భార్గవి 22వ ర్యాంకు, కే. మనోహర్ 23వ ర్యాంక్ సాధించారని తెలిపారు.

# పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి పెద్దపీట

- నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు
- సఫాయి మిత్రల భద్రత, సంక్షేమ కార్యక్రమం
- మెడికవర్ ఆస్పత్రి సహకారంతో వైద్య పరీక్షలు




పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎస్బీఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సంస్థ సమావేశ భవనంలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సఫాయి మిత్రల భద్రత, సంక్షేమ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, కార్మికులకు అవసరమైన పనిముట్లు, హెల్త్ కిట్లు సమకూర్చామని తెలిపారు. అంతేకాకుండా వివిధ ప్రైవేట్ ఆస్పత్రుల సహకారంతో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం కోసం తమ ఆరోగ్యాన్ని పణంగా పెట్టి పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని అన్నారు. మెడికవర్ ఆస్పత్రి సహకారంతో పారిశుద్ధ్య కార్మికులకు బీపీ, జీఆర్‌బీఎస్, ఈసీజీ, పీఎఫ్‌టీ, 2డీ ఎకో, కంటి, దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటరీ సూపర్‌వైజర్ రమేష్ బాబు, ఇన్‌స్పెక్టర్లు, మెడికవర్ ఆస్పత్రి జీఎం వై. మహేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఎస్. ఖాదర్ బాషా, పల్మనాలజీ వైద్యులు డాక్టర్ వినోద్ ఆచారి, న్యూరో ఫిజీషియన్ డాక్టర్ రఘునందిని, గైనకాలజీ వైద్యులు డాక్టర్ నిఖిల, ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మంజునాథ్, మెడికల్ క్యాంప్ కోఆర్డినేటర్లు బాలన్న, బాల మద్దిలేటి, శేషు నాయుడు, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కాం నుంచి తప్పించుకునేందుకే డీఎస్సీపై దుష్ప్రచారం.



**-గొడ్డలి పార్టీ నేతలు తప్పుడు ప్రచారాలు మానుకోవాలి.**

**-ఏపీ స్టేట్ కురువ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న లిక్కర్ స్కాం నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే డీఎస్సీ నియామకాలపై ప్రతిపక్ష నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఏపీ స్టేట్ కురుబ--కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప విమర్శించారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో మద్యపాన నిషేధం చేస్తామని హామీ ఇచ్చిన అప్పటి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించిందని ఆయన ఆరోపించారు. మద్యం విక్రయాలు, నాసిరకం మద్యం వ్యవహారాలపై అప్పట్లో అనేక ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. లిక్కర్ వ్యవహారంలో అప్పటి ఎక్సైజ్ శాఖకు చెందిన అధికారులు చేసిన వాంగ్మూలాలు, వెలుగులోకి వచ్చిన ఆరోపణలు పలు అనుమానాలకు తావిచ్చాయని దేవేంద్రప్ప అన్నారు. ఈ వ్యవహారంలో పెద్ద మొత్తంలో అక్రమ నగదు లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. 2024 ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి తగిన తీర్పు ఇచ్చారని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని ఆయన అన్నారు.

**డీఎస్సీపై విష ప్రచారం తగదు**

వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ విషయంలో నిరుద్యోగులకు తగిన అవకాశాలు కల్పించలేదని దేవేంద్రప్ప విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డీఎస్సీ ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టిందని తెలిపారు.
అర్హత కలిగిన నిరుద్యోగులకు వేల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు లభించడం పేద, మధ్యతరగతి కుటుంబాల్లో ఆనందాన్ని కలిగించిందన్నారు. అయితే ఈ విజయాన్ని ఓర్చుకోలేక కొందరు రాజకీయ నాయకులు డీఎస్సీపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువత భవిష్యత్తు, పేద--మధ్యతరగతి కుటుంబాల ఆశలను రాజకీయ ప్రయోజనాల కోసం దెబ్బతీయడం సరైన పద్ధతి కాదని మాన్వి దేవేంద్రప్ప అన్నారు. ప్రజల మనోభావాలతో చెలగాటమాడితే రాజకీయంగా తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. డీఎస్సీ నియామకాలపై ఏవైనా అనుమానాలు ఉంటే ఆధారాలతో మాట్లాడాలని, నిరుద్యోగుల్లో గందరగోళం సృష్టించేలా తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని ఆయన సూచించారు.

# అన్నాడీఎంకేపై విజయ్ సంచలన ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

అక్టోబర్ 6న జరగనున్న ఉపఎన్నికలో టీవీకే అభ్యర్థి సత్యభామ తరఫున విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డీఎంకే, అన్నాడీఎంకే పార్టీల పనితీరు, ప్రయోజనాలు ఒక్కటేనని ఆరోపించారు. ఇది దివంగత నేతలు ఎంజీఆర్, జయలలితల ఆశయాలకు ద్రోహం చేయడమేనని మండిపడ్డారు. "దుష్టశక్తి" అయిన డీఎంకేకు అసలైన ప్రత్యామ్నాయం తమ పార్టీయేనని, అందుకే సత్యభామను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. తాను కేవలం ముఖ్యమంత్రిగానే కాకుండా, ప్రజలందరికీ "మేనమామ"గా అండగా ఉంటానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా తన ప్రభుత్వం ఇప్పటికే అమలు చేసిన సంక్షేమ పథకాలను సీఎం విజయ్ గుర్తుచేశారు. 717 టాస్మాక్ దుకాణాల మూసివేత, మహిళ రక్షణ కోసం "సింగప్పెన్ స్పెషల్ ఫోర్స్" ఏర్పాటు, మాదకద్రవ్యాల నిర్మూలన చర్యలు, వరి, పాల సేకరణ ధరల పెంపుతో పాటు నవజాత శిశువుల కోసం ప్రవేశపెట్టిన "తైమామన్ గోల్డ్ రింగ్" వంటి పథకాలను వివరించారు. అలాగే మహిళలు, ట్రాన్స్‌జెండర్ల కోసం అక్టోబర్ 3 నుంచి "వెట్రి పయనం" పేరుతో ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని విస్తరిస్తున్నట్లు, "అన్నపూరణి సూపర్ సిక్స్" ఎల్పీజీ పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ధర్మపురి అన్నాడీఎంకే సిట్టింగ్ ఎమ్మెల్యే సత్యభామ తన పదవికి రాజీనామా చేసి టీవీకేలో చేరడంతో ఇక్కడ ఉపఎన్నిక అనివార్యమైంది. సాంప్రదాయంగా అన్నాడీఎంకేకు కంచుకోట అయిన ఈ నియోజకవర్గంలో ఫిరాయింపుల వల్లే ఎన్నికలు వచ్చాయని ఆ పార్టీ నేతలు విమర్శిస్తుండగా, విజయ్ చేసిన తాజా ఆరోపణలతో ధర్మపురి ఉపఎన్నిక ప్రచారం మరింత వేడెక్కింది.

# ఏపీలో ఎస్ఐఆర్ గడువు పొడిగింపు

(మొదటి పేజీ తరువాయి)

మరోసారి పొడిగించింది. తాజా ఉత్తర్వుల ప్రకారం, తుది ఓటర్ల జాబితాను 2026 అక్టోబర్ 16న ప్రచురించనున్నారు. గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఈ ప్రక్రియ అక్టోబర్ 9న పూర్తి కావాల్సి ఉండగా, తాజాగా మరో వారం పాటు గడువు పెంచడం గమనార్హం. కొత్త షెడ్యూల్ ప్రకారం, ఓటర్ల జాబితాపై అందిన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కార గడువును అక్టోబర్ 10 వరకు పొడిగించారు. ఈ గడువులోగా వచ్చిన అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులను ఈసీ ఆదేశించింది. పెండింగ్‌లో ఉన్న విచారణలు (హియరింగ్‌లు), ముఖ్యంగా నో-మ్యాపింగ్, లాజికల్ డిస్క్రిపెన్సీ కేసులు, ఫారం 6, 7, 8 దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అర్హులైన ఏ ఒక్క ఓటరు కూడా జాబితాలో నమోదు కాకుండా మిగిలిపోకూడదనే లక్ష్యంతో ఈ పొడిగింపు ఇచ్చినట్లు పేర్కొంది. కాగా, 2026 జులై 31న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించిన విషయం తెలిసిందే. మారిన తేదీల వివరాలను గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీలకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని, మీడియా ద్వారా ప్రజలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఈసీ అధికారులను సూచించింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు మేఘాలయ వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా ఓటర్ల జాబితా సవరణ గడువును కేంద్ర ఎన్నికల సంఘం పొడిగించింది.

# వాణిజ్యం, రక్షణపై మోదీ--ట్రంప్ చర్చ

(మొదటి పేజీ తరువాయి)

భారత్-అమెరికా సమగ్ర గ్లోబల్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు సన్నిహితంగా కొనసాగాలని ఇరు దేశాల నేతలు అంగీకరించినట్లు తెలిపారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలపైనా ఇద్దరూ అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రపంచ శాంతి, భద్రతను ముందుకు తీసుకెళ్లేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై చర్చించారు. ఇరు దేశాల ప్రజల ప్రయోజనాల కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయాలని నేతలు పునరుద్ఘాటించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం తెలిపింది. అలాగే భవిష్యత్తులోనూ పరస్పరం సంప్రదింపులు కొనసాగించాలని నిర్ణయించినట్లు పేర్కొంది. భారత్-అమెరికా సంబంధాల్లో వాణిజ్యం, రక్షణ, ఇంధనం, కీలక సాంకేతికతల వంటి రంగాలు ముఖ్యమైనవిగా కొనసాగుతున్నాయి. ఇరు దేశాల మధ్య వాణిజ్య సహకారం కొనసాగుతున్నప్పటికీ, ప్రస్తుతం సమగ్ర ద్వైపాక్షిక స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం అమల్లో లేదని విదేశాంగ మంత్రిత్వ శాఖకు చెందిన ఇండియా-యూఎస్ ట్రేడ్ ఫెసిలిటేషన్ పోర్టల్ పేర్కొంటోంది. గతంలోనూ మోదీ, ట్రంప్ పలుమార్లు ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో జీ7 సదస్సు సందర్భంగా ఇద్దరూ భేటీ అయి భారత్-అమెరికా సంబంధాలపై చర్చించినట్లు విదేశాంగ శాఖకు సంబంధించిన వివరాలను ఉటంకిస్తూ తాజా నివేదికలు తెలిపాయి.

# రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

రాశారు. సింగరేణి నుంచి రాజస్థాన్‌కు విద్యుత్ సరఫరా చేసేందుకు కుదుర్చుకున్న ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యుత్ రంగ నిర్వహణలో విఫలమైందని తీవ్రంగా విమర్శించారు. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో భాగంగా ఉత్పత్తి అయ్యే 800 మెగావాట్ల విద్యుత్‌ను రాజస్థాన్‌కు చెందిన సంస్థకు కేటాయించడంపై హరీశ్ రావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచి, నీరు గోదావరి నది నుంచి సేకరిస్తున్నారని, అలాగే భూమి కూడా తెలంగాణదేనని వ్యాఖ్యానించారు. రాష్ట్ర వనరులతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను మన అవసరాలకు వినియోగించకుండా వేరే రాష్ట్రానికి కేటాయించడంపై నిలదీశారు. తెలంగాణలో విద్యుత్ కోతలతో రైతుల పంటలు ఎండిపోతుంటే, రాష్ట్రంలో తక్కువ ఖర్చుతో ఉత్పత్తి అవుతున్న విద్యుత్‌ను ఇతర రాష్ట్రాలకు ఇవ్వడానికి సిద్ధపడటం దారుణమని హరీశ్ రావు అన్నారు. 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తామని హామీ ఇచ్చి, ఇప్పుడు రైతులకు కనీసం 7-8 గంటలు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని ఆరోపించారు. తెలంగాణ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఒప్పందాన్ని తక్షణమే రద్దు చేయాలని తన లేఖలో స్పష్టం చేశారు.

# త్వరలో కొత్త పార్టీ ప్రకటన!

క్రైస్తవ సామాజిక వర్గాలకే పరిమితమైందని, ఈ రెండు కుటుంబ పార్టీలకు ప్రత్యామ్నాయం



అవసరమని మాజీ ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. విశాఖపట్నంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... టీడీపీ, వైసీపీలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర విభజన హామీలు నెరవేరకపోయినా ఈ రెండు పార్టీలు కేంద్రాన్ని ప్రశ్నించవని, కేవలం పదవుల కోసమే పనిచేస్తాయని ఆరోపించారు. చంద్రబాబు తన కుమారుడిని ముఖ్యమంత్రిని చేయడానికి, జగన్ తన కుటుంబ సభ్యులను రాజకీయాల్లోకి తీసుకురావడానికే ప్రాధాన్యత ఇస్తారని సాయిరెడ్డి విమర్శించారు. గత 12 ఏళ్లలో రాష్ట్రానికి రూ.12 లక్షల కోట్ల అప్పు తప్ప ఒక్క కొత్త ప్రాజెక్టు గానీ, యువతకు ఉద్యోగాలు గానీ రాలేదని అన్నారు. ఒక పార్టీకి కుల పిచ్చి, మరో పార్టీకి మత పిచ్చి పట్టుకుందని దుయ్యబట్టారు. తాను పెట్టబోయే కొత్త పార్టీ అధికారంలోకి వచ్చినా తాను సీఎం కాబోనని, అన్ని కులాలకు సమాన అవకాశాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు. రాజధాని మార్పు అవివేకమని, అమరావతిని అన్ని కులాలు, మతాల రాజధానిగా అభివృద్ధి చేయాలని తాను కోరుకుంటున్నానని స్పష్టం చేశారు. విశాఖను రాజధాని చేస్తామని చెప్పి మాట తప్పిన వైసీపీ... ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. 'మావిగన్' అంటూ జగన్ ఇప్పుడు యూటర్న్ తీసుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. లిక్కర్ స్కామ్‌తో తనకు ఎలాంటి సంబంధం లేదని, రాజ్ కెశిరెడ్డి వల్లే ఆ వ్యవహారం జరిగిందని విజయసాయి రెడ్డి తెలిపారు. సజ్జల రామకృష్ణారెడ్డి తనను జగన్ వద్ద విలన్‌గా చిత్రీకరించి పార్టీకి నష్టం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ అధికారంలోకి వచ్చాక కుట్రలతో తనను పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలోనే కొత్త పార్టీ పేరును ప్రకటించి, ఆ తర్వాత పాదయాత్ర చేపడతానని ఆయన వెల్లడించారు.

# విద్యా అభివృద్ధి కి కృషి చేస్తా,,

**-చైర్మన్ యం.ఈ నాగరాజు గౌడ్,,**

నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 30 నందవరం మండల పరిధిలోని ముగతి గ్రామంలో



ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ గా యం.ఈ నాగరాజు ఎన్నికైయ్యారు.ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వరరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం విద్యా కమిటీ చైర్మన్ ఎన్నికకు సహకరించిన సీనియర్ నాయకులు,టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,టిడిపి మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ భార్గవ్ యాదవ్ లను కలసి సన్మానించారు.అనంతరం చైర్మన్ యం ఈ నాగరాజు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకము ఉంచి చైర్మన్ గా అవకాశం కల్పించిన ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి,టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముగతి ఈరన్న గౌడ్,ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులకు అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ పాఠశాల అభివృద్ధి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# బుట్టా రేణుకమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన,

**-కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి. -వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,**

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు సెప్టెంబర్ 30 నందవరం మండలం హాలహర్వి గ్రామంలోని



ఎస్సీ కాలనీకి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఎమ్మిగనూరు పట్టణంలోని కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త కార్యాలయంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ పార్లమెంట్ సభ్యురాలు బుట్టా రేణుక ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నందవరం మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ రాముడు , మండల కార్యదర్శి డేవిడ్ , హాలహర్వి గ్రామ సచివాలయ కన్వీనర్ ఆనంద్ తదితరులు బుట్టా రేణుక ని మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు. కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ మర్యాదపూర్వక భేటీలో పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా బుట్టా రేణుక నాయకులతో ఆత్మీయంగా మాట్లాడారు.

# టాపర్ కోచింగ్ సెంటర్ ని సిజ్ చేయాలి

**-ఆర్ పి ఎస్ ఎఫ్,పిఆర్ఎస్ వై ఎఫ్ నాయకులు,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 30 ఎమ్మిగనూరు పట్టణం లో ప్రభుత్వ నిబంధనలు




కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న టాపర్ కోచింగ్ సెంటర్ ను సీజ్ చేయాలి అని ఎంఈఓ ఆంజనేయులు కి ఆర్పిఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి షాహిద్ అఫ్రిది, పి ఆర్ ఎస్ వై ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ లు వినతిపత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ టాపర్ కోచింగ్ సెంటర్లో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా బడిలో ఉండాల్సిన విద్యార్థులను కోచింగ్ సెంటర్లు పెట్టుకోవడం జరుగుతుంది అని ఈ కోచింగ్ సెంటర్ లో విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో 50000 నుంచి 60000 తీసుకోవడం జరుగుతుంది కోచింగ్ సెంటర్లో సరైన వసతులు లేక అలాగే పోషక ఆహారం లేక దాదాపు 200 మంది పైగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కోచింగ్ సెంటర్ లో ఉన్న విద్యార్థులను ఉదయం నుంచి రాత్రి వరకు మానసిక ఒత్తిడి గురి అయ్యేలాగా ప్రవర్తిస్తున్నారని వారు అన్నారు. కోచింగ్ సెంటర్ల విద్యార్థులను ఏ మండలంలో అయితే హెచ్ ఎం లు మరియు ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు బోగస్ అటెండెన్స్ లో వేస్తున్నారు వారిపై కూడా చర్యలు తీసుకోవాలని టాపర్ కోచింగ్ సెంటర్లో ఉన్న విద్యార్థులను ఏ ఏ స్కూల్లో చదువుతున్నారు అక్కడికి విద్యార్థులు ను పంపించాలని ఎంఈఓ గారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి ఎస్ ఎఫ్ డివిజన్ అధ్యక్షులు మాణిక్య ప్రసాద్, రత్నం, చరణ్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు

# వాలీబాల్ టోర్నమెంట్ కు బిసి రాజారెడ్డికి ఆహ్వానం



బనగానపల్లె, సెప్టెంబర్ 30,పల్లెవెలుగు దసరా పండుగ సందర్భంగా నిర్వహిస్తున్న వాలీబాల్ ఓపెన్ టోర్నమెంట్ కు రావాలని నిర్వాహకులు బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితీ సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి గారిని ఆహ్వానించారు. ఈనెల 2, 3, 4వ తేదీలలో బనగానపల్లె పట్టణ ఆర్టీసీ బస్టాండ్ పక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని వారు బిసి రాజారెడ్డి ని ఆహ్వానించారు.

# పరిశుభ్రత ప్రగతి బాట సమాజ శ్రేయస్సుకు పూలబాట

పల్లె వెలుగు:సత్యమేనాఆయుధం.పారిశుద్ధ్యమే



నాజీవన గమ్యం.మహాత్మా గాంధీ:భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 80 సంవత్సరాలు ఐనప్పటికి' రాజ్యాంగ లక్ష్యాలు నెరవేర్చడంలో కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాలు పరిశుభ్రతకు పెద్దపీట వేశాయి.దేశ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచంలో పారిశుద్ధ్యం ప్రముఖ పాత్ర పోషిస్తుందని వంద సంవత్సరాల క్రితం పారిశుధ్యం' పరిశుభ్రత స్వచ్ఛత ప్రజా ఉద్యమానికి గాంధీజీ పిలుపునిచ్చారు.బాపూజీ ఆశయాలు అమలు కాలేదు.ప్రజల శ్రేయస్సు'ఆరోగ్యం పరిశుభ్రతతో ముడిపడి ఉందని మహాత్ముడు చెప్పిన మాటలు నేటికీ మాటలు గానే మిగిలాయి. ఆశించనమేరకు బాపూజీ ఆశయాలు అమలుకాలేదు.బాపూజీ పిలుపు పాలకులకు కనువిప్పు కావాలిలి ప్రజల ఆరోగ్యం పరిరక్షించబడాలంటే ప్రతి వాడ ఇల్లు 'ఊరు 'పరిశుభ్రత' స్వచ్ఛత 'పచ్ఛదనాన్ని ఉద్యమంగా నిర్వహించాలన్న బాపూజీ మాటలు పాలకులకు ప్రభుత్వ అధికారులకు కనువిప్పు కావాలి.గాంధీజీ ఆశయాలు మరిచిపోవడంలో పోటీలిమహాత్మా గాంధీ జయంతి వర్ధంతి సందర్భంగా గాంధీ గారి బోధనలు గుర్తు చేయడములో పోటీ పడే అధికారులు' పౌరసమాజం గాంధీ జయంతి అనంతరం మరిచిపోవడంలో అంతకంటే రెట్టింపు రేటుతో మరచిపోవడంలో పోటీ పడ డం శోచనీయం.గ్రామీణ పారిశుధ్యం విస్తరణలి 1981నాటికి గ్రామీణ ప్రాంతాల్లోని కుటుంబాలకు 1శాతం మాత్రమే పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులో ఉండేవి. వాటిని విస్తృత పరచడానికి1986 కేంద్ర ప్రభుత్వం గ్రామీణపారిశుద్ధ్యం కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది.

1999 నాటికి పారిశుధ్య ఉద్యమంగా మారిపోయింది.ఈ ఉద్యమం నిర్మల్ భారత్ అభియాన్‌లిగా మారిపోయింది. ఇరవై ఐదేళ్ల కాలంలో ఈ కార్యక్రమం పై దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడంవల్ల 2012 నాటికి పారిశుధ్య సౌకర్యాలున్న గ్రామీణ కుటుంబాల సంఖ్య32.7 శాతానికి చేరడం గమనార్హం.

స్వచ్ఛభారత్ 2014 అక్టోబర్ 2న ప్రధాన మంత్రి నరేంద్రమోడి 'స్వచ్ఛ భారత్ ప్రారంభించారు. ఈ కార్యక్రమం వల్ల11కోట్లకు పైగా వ్యక్తిగత మరుగు దొడ్లు 2లక్షలకు పైగా కమ్యూనిటీ శానిటరీ కంప్లెక్సలు నిర్మితమైనాయి.తగ్గిన శిశు మరణాలులి పారిశుధ్యం వసతులు పరిశుభ్రత మెరుగు పడడం వల్ల దేశంలో ఏడాదికి 70వేల శిశు మరణాలు తగ్గినాయని వైద్య ఆరోగ్య సర్వేలు వెల్లడించాయి.ప్రభుత్వం పారిశుధ్యం కోసం చేస్తున్న కృషిలో గణనీయమైన ప్రగతి సాధించినప్పటికీ అనేక మారుమూల గ్రామాల్లో బహిరంగ ప్రదేశాల్లో మల విసర్జన సమస్య తీరలేదు.నాణ్యతలేని మరుగుదొడ్లులి స్వచ్ఛ భారత్ కింద నిర్మితమైన మరుగుదొడ్ల నాణ్యత లోపించిందని పార్లమెంటరీ స్థాయి సంఘం విమర్శించడం గమనార్హం.గ్రామీణ ప్రాంతాల్లో గిరిజన ప్రాంతాల్లో మరుగుదొడ్ల వాడకం పట్ల ప్రజలు మొగ్గు చూపడం లేదని.వాటి వాడకం తగ్గుతుందని ప్రపంచ బ్యాంకు అధ్యయన బృందం తెలిపింది.పట్టణాలలో పడకేసిన పారిశు ధ్యంలిస్వచ్ఛ భారత్ లక్ష్యాలు అనుకున్న మేరకు సాదించబడలేదు.పట్టణాలలో' నగరాలలో పారిశు ధ్యం పడకేసింది.

పట్టణాలలో చెత్త గుట్టలు గుట్టలుగా పోగుబడి పోతుంది.స్వచ్ఛబారత్ అర్బన్ 2.0 ఆశయాల్లో ఒకటి. 2021లో ప్రారంభమైన ఈ కార్యక్రమం దేశ వ్యాప్తంగా2411 డంపింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇప్పటి వరకు పో గైన 22.11 కోట్ల టన్నుల చెత్త పేరుకుపోయింది. ఇప్పటి వరకు9.06 కోట్ల టన్నుల వ్యర్థాలను మాత్రమే తొలగించారు.జల కాలుష్యం బివ్యాధుల విజృంభణలిదేశ వ్యాప్తంగా పట్టణాలలో చెత్త సేకరణ విభజన 'పుణశుద్ధి' సక్రమంగా జరగడంలేదు.డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల మురుగునీరు'పారిశ్రామిక రసాయన వ్యర్థాలు నేరుగా నదుల్లో చేరడం వల్ల నదులు కాలుష్యమౌతున్నాయి. జల వనరులు కలుషితం కావడం వల్ల వ్యవసాయ పంటలు విష పూరితమై కాలుష్యాన్ని పెంచుతున్నాయి. ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుంది.అపరిశుభ్ర పరిస్థితి వల్ల ప్రజలు అనేక వ్యాధుల బారినపడుతున్నారు.తగ్గుతున్న ఉత్పాదక సామర్థ్యం ఆదాయాలులిప్రజలు అనారోగ్యానికి గురై ఉత్పాదక సామర్థ్యం తగ్గడం వల్ల ఆదాయాలు తగ్గుతున్నాయి.కొనుగోలు శక్తి పెరగడం లేదు.(స్వచ్ఛ భారత్ తోనే సమాజ శ్రేయస్సు)నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం రచయిత కాలమిస్ట్ కరీంనగర్.

# నంద్యాలలో ఘనంగా 'ట్రైకాన్ ఎలివేటర్స్' నూతన కార్యాలయం ప్రారంభించిన

**-రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో గల బాబుల్ రెడ్డి కాంప్లెక్స్‌లో నూతనంగా షేక్ అబ్దుల్ ఖాదర్ , షేక్ మహమ్మద్ అలీ , షేక్ ఖజా లు ఏర్పాటు చేసిన ప్రముఖ లిఫ్ట్ విడిభాగాల మరియు సేవల సంస్థ 'ట్రైకాన్ ఎలివేటర్స్' కార్యాలయాన్ని బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరై, రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాల పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అత్యాధునిక సాంకేతికత, నాణ్యమైన భద్రతా ప్రమాణాలతో కూడిన ఎలివేటర్ సేవలు ప్రజలకు ఎంతో అవసరమని అన్నారు . నంద్యాలలో ఇప్పటికే విజయవంతంగా 100 కు పైగా ప్రాజెక్టులను పూర్తి చేసి ప్రజల విశ్వాసాన్ని



పొందిన 'ట్రైకాన్ ఎలివేటర్స్' యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఈ సంస్థ మరింతగా విస్తరించి వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించాలని ఆకాంక్షించారు.

సంస్థ నిర్వాహకులు షేక్ అబ్దుల్ ఖాదర్ , షేక్ మహమ్మద్ అలీ , షేక్ ఖజా లు మాట్లాడుతూ భారతదేశంలోనే పూర్తి స్థాయి ఎలివేటర్ కాంపోనెంట్స్ హబ్‌గా అత్యాధునిక విడిభాగాలు, కంట్రోల్ ప్యానెల్స్, ట్రాక్షన్ మిషన్లు, భద్రతా పరికరాలు తదితర ఉత్పత్తులతో పాటు నిరంతర



సాంకేతిక సహకారాన్ని అందిస్తున్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇమాముల సంఘం అధ్యక్షులు హాఫిజ్ అంజద్ బాషా సిద్దిఖీ , నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, కె.సి. కెనాల్ చైర్మన్ హాజీ ఇలియాస్, హాఫిజ్ అబ్దుల్ సలాం, హాఫిజ్ ఖాజా మియా , గోసుల నాగేశ్వరరావు, వేద సాయి లతో పాటు పలువురు స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, టీడీపీ నాయకులు, శ్రేయోభిలాషులు మరియు సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ సీఎం చంద్రబాబు నాయుడు.

**● నూనెపల్లె అభివృద్ధికి కట్టుబడి ఉన్నా. ● సమస్య మీది కాదు నాది పరిష్కారం అయ్యేంత వరకు వదలను.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని, నూనెపల్లె వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కోసం తాను ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి అవసరమైన నిధుల విడుదలకు పరిపాలన అనుమతి తీసుకున్నానని, నూనెపల్లె అభివృద్ధి విషయంలో మా మంచి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, సమస్య మీది కాదు నాది వాటిని పరిష్కరించెంత వరకు వదిలేదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎంపీ బైరెడ్డి శబరి స్పష్టం చేశారు. నూనెపల్లె అభివృద్ధి కమిటీ పేరుతో సీనియర్ న్యాయవాది బి. శంకరయ్య ఆధ్వర్యంలో నూనెపల్లి వద్ద రైల్వే అండర్ పాస్ వంతెన ఏర్పాటు చేయాలని రెండు రోజులుగా సామూహిక దీక్ష చేస్తున్నారు. బుధవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నూనెపల్లిలోని దీక్ష శిబిరం కు వచ్చి నూనెపల్లె అభివృద్ధికి, రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణం కు ఉమ్మడి ప్రభుత్వం తీసుకుంటున్న అన్ని విషయాలు వివరించారు. తాను, మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ నూనెపల్లి రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కోసం ఇప్పటి వరకు చేసిన, చేపట్టబోయే అంశాలను నూనెపల్లె అభివృద్ధి కమిటీకి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఈ రోజే మరి కొద్దిసేపట్లో నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రాజకుమారి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు కు సీఎం చంద్రబాబు



రైల్వే, మున్సిపల్, రెవిన్యూ, ఆర్ అండ్ బి తదితర అన్ని శాఖల అధికారులతో కీలక సమావేశం ఏర్పాటు చేసి, వాటి సమాచారం రేపటి లోగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు మీ సమస్య పరిష్కారం కోసం పైల్ వెళుతుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి హామీ ఇచ్చారు. చిన్న ఉద్యమం అయినా ఎంపీ డాక్టర్ శబరి వచ్చారన్నారు. ఇది చిన్నది కాదు, మీ కష్టం నాకు తెలుసు ఇదేళ్లు వైసీపీ పట్టించుకోలేదు. మీ బిడ్డగా తాను ఎంపీ అయిన రెండు నెలలకే ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్టవ్ దృష్టికి రెండేళ్ల క్రితం తీసుకొల్లా, సమస్యకు శాశ్వత పరిష్కారం కావాలనీ కేంద్ర రైల్వే మంత్రి నీ, సీఎం చంద్రబాబును కోరా అన్నారు. ఎంపీ గా తాను, మంత్రి ఫరూక్, నంద్యాల జిల్లా కలెక్టర్ బాగా స్పందించాం. ఈ రోజు అన్ని శాఖల అధికారుల స్పందించారు రేపటి లోగా సీఎం ఆఫీస్ కు వెళు తుంది. మంత్రి ఫరూక్ నేను కలిసి మీ సమస్య పరిష్కరిస్తాం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. కుల, మతాలకు, పార్టీలకు అతీతంగా నూనెపల్లె అభివృద్ధి కమిటీ పేరుతో చేస్తున్న మీ ఐక్యతకు అభినందనలనీ, మీ సహకారం మా ఉమ్మడి ప్రభుత్వం కు ఎంతో అవసరం. పని కానప్పుడు దీక్షచేద్దాం. మీది కాదు ఇది నా బాధ్యత మీరూ దీక్ష విరమణ చేయండని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరగానే ఒక్కసారిగా వందలాది మంది నూనెపల్లె ప్రజలు, ఉద్యమకారులు హర్ష ధ్వనాలతో ఆహ్వానించి, దీక్ష విరమించారు. దీక్ష శిబిరం నుంచి పక్కనే ఉన్న నూనెపల్లె రైల్వే అండర్ పాస్ వంతెన అవసరం అయ్యో రైల్వే ట్రాక్ ను ఉద్యమకారులతో కలిసి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పరిశీలించారు.

## యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు

# యువజన ఉత్సవాలు చక్కటి వేదిక.

**చదువుతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకతను పెంపొందించుకోవాలి.**

**● వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలక భాగస్వాములు కావాలి. ● యువత అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు ఎదగాలి. ● జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. యువతలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు, సృజనాత్మకతను వెలికితీసి వారికి తగిన అవకాశాలు కల్పించేందుకు యువజన ఉత్సవాలు చక్కటి వేదికగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. దేశ నిర్మాణంలో యువత పాత్ర అత్యంత కీలకమని, వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత చురుకైన భాగస్వాములుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని అయ్యలూరు మెట్ట ప్రాంతంలోని ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువజన ప్రతిభ ప్రదర్శన కార్యక్రమాన్ని నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరి, ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. యువజన ఉత్సవాల్లో భాగంగా జానపద నృత్యం, జానపద గీతం, నుక్కడ్ నాటకం, చిత్రలేఖనం, కవితా రచన తదితర పోటీలను నిర్వహించారు. యువత తమ కళా, సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించేలా ఈ పోటీలు వేదికగా నిలిచాయి.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. యువతలో దాగి ఉన్న ప్రతిభ, నైపుణ్యాలు, సృజనాత్మకత, కళా-సాంస్కృతిక ప్రతిభను వెలికితీసేందుకు యువజన ఉత్సవాలు దోహదపడతాయని అన్నారు. యువత చదువుతో పాటు నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, సృజనాత్మక ఆలోచనా విధానం, నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల అనుభవాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని తమ లక్ష్యాల సాధనకు క్రమశిక్షణతో కృషి చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన యువతకు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశాలు లభిస్తాయని చెప్పారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని యువత తమ ప్రతిభను మరింత మెరుగుపరుచుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. యువతలోని ప్రతిభను ప్రోత్సహించేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎస్వీఆర్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, నిర్వాహక బృందాన్ని జిల్లా కలెక్టర్ అభినందించారు.

**దేశ ప్రగతిలో యువత కీలక భాగస్వాములు: ఎంపీ బైరెడ్డి శబరి**

యువతలోని ప్రతిభ, నైపుణ్యాలను వెలికితీసి, వారిని దేశాభివృద్ధిలో భాగస్వాములను చేయడమే యువజన ఉత్సవాల ప్రధాన ఉద్దేశమని నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు. వికసిత్ భారత్ 2047, స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాల సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని, విద్యతో పాటు నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని సూచించారు. రాయలసీమ అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న నేపథ్యంలో యువతకు అందుబాటులోకి వస్తున్న ఉద్యోగ, ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, భవిష్యత్తులో వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

**యువత ఆలోచనలు, ఆకాంక్షలకు ప్రోత్సాహం అవసరం: ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ శాసనసభ్యులు భూమా అఖిలప్రియ మాట్లాడుతూ.. దేశ, సమాజ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషిస్తోందన్నారు. యువత ఆలోచనలు, ఆకాంక్షలు, ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియాను సానుకూల కార్యక్రమాలకు వినియోగించాలని సూచించారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యతల్లో ఒకటని తెలిపారు. పరిశ్రమలు, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచే చర్యలు కొనసాగుతున్నాయన్నారు.

రాయలసీమలో మౌలిక వసతులు, పరిశ్రమలు అభివృద్ధి చెందితే యువతకు సొంత ప్రాంతంలోనే ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు ప్రాంతీయ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందన్నారు. యువత తమ విద్య, నైపుణ్యాలను పెంపొందించుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## నంద్యాలలో 36వ రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు.

**-సదస్సు వేదిక: శాంతిరామ్ వైద్య కళాశాలలో సెప్టెంబర్ 24, 25, 26వ తేదీలలో.**

**-సదస్సు ప్రథమ సమాచార బ్రోచర్ విడుదల చేసిన శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో, నంద్యాల అనస్థీషియా వైద్యుల సంఘం నిర్వహణలో, శాంతిరాం వైద్య కళాశాలలో వచ్చే సంవత్సరం సెప్టెంబర్ 24,25,26, తేదీలలో నిర్వహించనున్న 36 వ రాష్ట్రస్థాయి అనస్థీషియా వైద్యుల సదస్సు ప్రథమ సమాచార బ్రోచర్ మంగళవారం శాంతిరాం వైద్య కళాశాలలో శాంతిరాం విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు ఆవిష్కరించారు.

సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రథమ సమాచార బ్రోచర్ విడుదల చేసిన తదుపరి డాక్టర్ మిద్దె శాంతి రాముడు మాట్లాడుతూ నంద్యాల లో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడం

అభినందనీయమన్నారు. అనస్థీషియా విభాగం వైద్య ఆరోగ్య రంగంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. శాంతిరాం వైద్య కళాశాలలో రాష్ట్రస్థాయి సదస్సు నిర్వహించడానికి అవసరమైన వసతులు అన్నీ ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుని ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్ నంద్యాల శాఖ ఘనంగా ప్రజలకు ఆయా ప్రాంతాలలో మెరుగైన వైద్య



నిర్వహించి నంద్యాల వైద్య రంగానికి పేరు తీసుకురావాలని కోరారు. సదస్సు విజయవంతం కావడానికి కళాశాల తరఫున అన్ని రకాల సహకారం అందజేస్తామని తెలిపారు. సదస్సు నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి సదస్సులో ప్రఖ్యాత రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ అనస్థీషియా వైద్య నిపుణులు వైద్య వైజ్ఞానిక సదస్సులో పాల్గొని ప్రసంగిస్తారని, భారతీయ అనస్థీషియా వైద్యుల సంఘం జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, రాష్ట్రం నలుమూలల నుండి 700 మంది అనస్థీషియా వైద్యులు ప్రతినిధులుగా పాల్గొంటారని తెలిపారు. సదస్సులో అనస్థీషియా రంగంలో వచ్చిన అత్యాధునిక విధానాలు, నూతన పరికరాల వినియోగం పై అనస్థీషియా వైద్యులకు నిరంతర వైద్య విద్య సదస్సులో భాగంగా అవగాహన పెంచడం జరుగుతుంది అన్నారు. తద్వారా సేవలు అందించడానికి ఆస్కారం ఏర్పడుతుందని తెలిపారు. నంద్యాలలో మొట్టమొదటిసారిగా ఈ ప్రతిష్టాత్మక సదస్సు శాంతిరాం వైద్య కళాశాలలో నిర్వహించడానికి అవకాశం కల్పించిన చైర్మన్ డాక్టర్ మిద్దె శాంతి రాముడు కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శాంతిరాం వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వసంత చౌహాన్, శాంతిరాం

వైద్య కళాశాల ఆసుపత్రి సూపరింటెండెంట్ మరియు నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ మధుసూదన రెడ్డి, ఎమర్జెన్సీ మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ శ్రీదేవి, నిర్వాహక కమిటీ కోశాధికారి డాక్టర్ నాగరాజా రెడ్డి,ఇండియన్ సొసైటీ ఆఫ్ అనస్థీషియాలాజిస్ట్ నంద్యాల శాఖ సంయుక్త కార్యదర్శి డాక్టర్ నాగరాజు, కార్యవర్గ సభ్యులు డాక్టర్ చెన్నకేశవ,డాక్టర్ రవితేజ, డాక్టర్ ఫణీంద్ర రెడ్డి పాల్గొన్నారు.

## కర్నూలు పార్లమెంట్ టీడీపీ శ్రేణుల సమావేశంలో,

**- ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 30 కర్నూలు టీడీపీ జిల్లా కార్యాలయంలో




నిర్వహించిన కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గ పార్టీ శ్రేణుల సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయనాగేశ్వర్ రెడ్డి , పార్లమెంట్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు, ఖఖణా చైర్మన్, పార్టీ నాయకులతో కలిసి నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధత, కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, పార్టీ క్యాడర్ సంక్షేమం, వీమణా యాప్ వినియోగం తదితర అంశాలపై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గ్రామ వార్డు స్థాయి నుంచి పార్టీ శ్రేణులందరూ సమన్వయంతో పనిచేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, ఖఖణా చైర్మన్ మరియు కమిటీ సభ్యులు, కోడుమూరు ఎమ్మెల్యే, దీజ కార్పొరేషన్ డైరెక్టర్, రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులకు, రమేష్ కి సాదర స్వాగతం పలికిన,

**-జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్,,,,,**

ఎమ్మిగనూరు, పల్లె వెలుగు సెప్టెంబర్ 30,



ఎమ్మిగనూరు పట్టణంలోని బీజేపీ అసెంబ్లీ కార్యాలయాన్ని బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, జిల్లా రథసారథి శ్రీ అక్కమతోట రామకృష్ణ గారు , బీజేపీ నాయకులు,ఆదోని బిఎల్ఏ1 రమేష్ యాదవ్ , బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయానికి విచ్చేసిన జిల్లా అధ్యక్షులు రామకృష్ణకు బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ సాదర స్వాగతం పలికారు. అనంతరం పార్టీకి సంబంధించిన పలు అంశాలపై నాయకులు సమగ్రంగా చర్చించారు. అలాగే రాబోయే స్థానిక ఎన్నికల గురించి,



ఎమ్మిగనూరు నియోజకవర్గానికి సంబంధించిన ముఖ్యమైన అంశాల గురించి గురురాజ్ దేశాయ్ తో చర్చించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాల విస్తరణ, కార్యకర్తల సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందన తదితర అంశాలపై చర్చించి, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అభిప్రాయాలను పంచుకున్నారు. ప్రస్తుతం ఎమ్మిగనూరు బీజేపీ అసెంబ్లీ కార్యక్రమంలో నిత్యం చేపడుతున్న ప్రజల సమస్యలు మరియు పార్టీకి సంబంధించిన కార్యకర్తల సమస్యల పరిష్కారాలకై కృషి చేస్తున్న తీరుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు అక్కమతోట రామకృష్ణగారిని , రమేష్ ని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గురురాజ్ దేశాయ్ శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సత్కరించారు.

బీజేపీ నాయకత్వం, కార్యకర్తల మధ్య సమన్వయంతో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం బిజెపి సీనియర్ నాయకులు బి ఎన్ ఎల్ నారాయణ ఎల్ఎల్సీ కాలువ చైర్మన్ రామన్న గౌడ్ బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు గాజుల సురేంద్ర బిజెపి జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు, అంగన్వాడీ ఉత్సవ మండల కన్వీనర్ పద్మావతి ఐటిక్ కన్వీనర్ నవీన్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లోకేష్ పట్టణ ఉపాధ్యక్షులు వెల్డింగ్ వెంకటేషు సీనియర్ నాయకులు గణపవీరష్ , పట్టణ మాజీ ఉపాధ్యక్షులు జటప్ప , బీజేపీ నాయకులు జమన్న , ఎస్సి మోర్చా సీనియర్ నాయకులు కల్లేలు శివ గారు, బీజేవైఎం మండల అధ్యక్షుడు వాల్మీకి దండ వీరేష్ , చిన్న శివ , మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మోహన్ , సినియర్ నాయకులు రంగస్వామి నాయుడు , సీనియర్ నాయకుల రంగస్వామి , కాశిం , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ సిలిండర్లను సకాలంలో వినియోగదారులకు డెలివరీ చేయాలి.

**-జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. జిల్లాలో గ్యాస్ సిలిండర్ల పంపిణీ ప్రక్రియ, వినియోగదారులకు అందుతున్న సేవలపై జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సివిల్ సప్లైస్ అధికారి రవిబాబు, గ్యాస్ ఏజెన్సీ, డీలర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ....గ్యాస్ సిలిండర్లను వినియోగదారులకు సకాలంలో, నిర్ణీత సమయంలో డెలివరీ చేయాలని అన్నారు. గ్యాస్ సరఫరా, డెలివరీలో జాప్యం కారణంగా వినియోగదారులకు ఇబ్బందులు కలగకుండా ఏజెన్సీ డీలర్లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. వినియోగదారుల నుంచి నిర్వహించే ఐవీఆర్ఎస్ కాల్స్‌లో ఎటువంటి నెగెటివ్ ఫీడ్‌బ్యాక్ రాకుండా గ్యాస్ ఏజెన్సీలు నాణ్యమైన సేవలు అందించాలన్నారు. వినియోగదారుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా ఏజెన్సీ యాజమాన్యాలు పర్యవేక్షణ చేసుకోవాలని అన్నారు. గ్యాస్ సిలిండర్లను డెలివరీ చేసే సిబ్బంది డెలివరీ బాయ్స్ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. వినియోగదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించడంతో పాటు, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీ డీలర్లు, సిబ్బంది వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని ఆదేశించారు. సేవల నాణ్యతను నిరంతరం పర్యవేక్షిస్తూ వినియోగదారుల సంతృప్తికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.

# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే జైలుకే జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారదా బాయి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాలలోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం లో పిసిపిఎన్డిటి డిఎల్ఎసి కమటి మీటింగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో వైద్య



ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శారద బాయి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది .
ఈ సందర్భంగా డాక్టర్ శారదాబాయి మాట్లాడుతూ ప్రైవేటు ఆసుపత్రులు స్కానింగ్ కేంద్రాలలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే నిర్వాహకుల లైసెన్సులు రద్దు చేయడంతో పాటు జైలు శిక్ష తప్పదని హెచ్చరించారు . చట్ట ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం ప్రోత్సహించడం నేరమన్నారు. సమాజానికి ప్రస్తుత పరిస్థితుల్లో ఆడబిడ్డ ముఖ్యమని ఆడబిడ్డను రక్షించే బాధ్యత సమాజంలోని ప్రతి పౌరునికి ఉందని తెలియజేశారు. స్కానింగ్ సెంటర్లలో ధరల బోర్డులు ప్రదర్శించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లైన డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి, డాక్టర్ శ్రవణ్ కుమార్ , జిల్లా ఎక్స్టెన్షన్ అండ్ మాస్ మీడియా అధికారి మల్లేపల్లి పామన్న. డాక్టర్ సలీమున్నీసా బేగం,
నంద్యాల బర్డ్ ఎన్జీవోప్రతినిధి వినయ్ బాబు, వంశీ పాల్గొన్నారు.

# పల్లె నిండుగా బిఅభివృద్ధి పండుగ

దొర్నిపాడు సెప్టెంబర్ 30 పలివెలుగు న్యూస్ గ్రామాల సర్వతో ముఖాభివృద్ధి లక్ష్యంగా సరికొత్త ప్రగతి శకానికి నాంది పలుకుతూ మన రాష్ట్రంలోఅత్యంతప్రతిష్టాత్మకంగా పల్లె



పండుగ మూడో విడత కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందనిఈవోపీఆర్డి శివప్రసాద్ అన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 65 లక్షలతో అర్జునాపురం, భాగ్యనగరం రామచంద్రాపురం, కొండాపురం గ్రామాలలో సీసీ రోడ్లు డ్రైనేజీ అభివృద్ధి పనులకు భూమిపూజ చేసినట్లు ఆయన తెలిపారు, అర్జునపురం గ్రామంలో35లక్షలు,భాగ్యనగరం 10 లక్షలు కొండాపురం10 లక్షలు రామచంద్రాపురం గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు టిడిపి నాయకులు కొత్తపల్లి సురేంద్ర బబ్బురి వెంకటస్వామి సమరసింహారెడ్డి,పుల్లయ్యలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో ప్రభుత్వం ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని వారన్నారు, ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సహకారంతో గ్రామా లుఅభివృద్ధిబాటలోపయనిస్తున్నాయన్నారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# వంతెనల పరిసరాల్లో పరిశుభ్రతకు రక్షణ

**- రూ.52 లక్షలతో వంతెనల వద్ద రక్షణ వలయాలు**

**- కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు**

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగరంలో నదులపై ఉన్న వంతెనల పరిసరాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని, వంతెనల వద్ద ప్రజలు చెత్త వేయకుండా, అపరిశుభ్రతకు తావులేకుండా రక్షణ వలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు తెలిపారు. బుధవారం ఆనంద్ టాకీస్ వద్ద



హంద్రీ నదిపై ఏర్పాటు చేస్తున్న రక్షణ వలయాన్ని కమిషనర్ పరిశీలించారు.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలోని ఆనంద్ టాకీస్ సమీపంలో, రాజ్ విహార్, జొహరాపురం ప్రాంతాల్లో హంద్రీ నదిపై, అశోక్ నగర్, కేవీ కళాశాల ప్రాంతాల్లో కేసీ కెనాల్‌పై ఉన్న వంతెనలకు రూ.52 లక్షలతో రక్షణ వలయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ రక్షణ వలయాల ఏర్పాటుతో నదులు, కాలువలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు వంతెనల వద్ద ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని పేర్కొన్నారు.అదేవిధంగా సెట్కూరు కార్యాలయం వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. కెవిఆర్ కళాశాల, స్టాంటన్‌పురం, జొహరపురం ప్రాంతాల్లో గుర్రపు డెక్క తొలగింపు పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ కృష్ణలత, ఏఈ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల దరఖాస్తుల్లో పారదర్శకత.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. మద్యం దుకాణాల లైసెన్స్ పునరుద్ధరణ, కొత్త దరఖాస్తుల



ప్రక్రియను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు నోడల్ అధికారి టి. నాగలక్ష్మి తెలిపారు. 80 శాతం లైసెన్సులు పునరుద్ధరించగా రూ.36.32 కోట్ల ఆదాయం సమకూరిందన్నారు.
నంద్యాల, కర్నూలు పరిధిలో 27 ఖాళీ దుకాణాలకు ఈ నెల 24 నుంచి అక్టోబర్ 1 అర్ధరాత్రి వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అక్టోబర్ 5న ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో డ్రా నిర్వహిస్తామన్నారు. రాజకీయాలు, సిండికేట్ల జోక్యాన్ని సహించబోమని, బెదిరింపులు ఎదురైతే జిల్లా అధికారి ఎస్. రవికుమార్‌ను 8008828467 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. ఏపీ ఎక్సైజ్ యాప్, ఏఐ ఆధారిత సీసీటీవీలతో నిఘా పెంచుతున్నట్లు నాగలక్ష్మి తెలిపారు.

# ఇండ్లలోనిపొడి చెత్త ఇవ్వండి ప్రోత్సాహ బహుమతికి టోకెన్ పొందండి.

మండల అధికారులు



దొర్నిపాడు సెప్టెంబర్ 30 పల్లె వెలుగున్యూస్ ఇళ్లల్లోనీపొడిచెత్తనుపంచాయతీ లకు అందించి ప్రోత్సాహ బహుమతులు పొందేందుకు టోకెన్ పొందండిఅని దొర్నిపాడు మండలప్రజలకు మండల అధికారులు పిలుపు నిచ్చారు, మంగళ వారం మండలం లోని కొండాపురం గ్రామంలో దసరా పండుగ ధమాకా సందర్భంగా స్వచ్ఛ రథ కార్యక్రమాన్ని స్వర్ణ గ్రామ వార్డ్ సచివాలయాలకు చెందిన డిప్యూటీ ఎంపీడీ ఓ లు శివప్రసాద్ ,చంద్రమౌళి, లు కార్యక్రమాన్ని నిర్వహించారు.
వారు మాట్లాడుతూ మండల పరిధిలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీ లు పరిశుభ్రంగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరిని భాగస్వాములను చేయాల నే ఉద్దేశ్యంతో స్వచ్ఛ రథం ద్వారా ప్రతి ఇంటింటికీ తిరిగి పొడి చెత్త సేకరణ,పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహ కల్పించాలని పంచాయితీసిబ్బందినిఆదేశించారు. 3 కిలోల నుంచి 10 కేజీలకు పైగా పొడి చెత్తను పంచాయతీకి అందించిన వారికి లక్కీ డ్రాలో పాల్గొనడానికి ప్రత్యేక కూపన్ ఇస్తామన్నారు.దసరాపండుగను పురస్కరించుకుని లక్కీ డ్రా నిర్వహించి విజేతలకు బహుమతులుఅందజేస్తామన్నారు ,లక్కీ డ్రా అక్టోబర్ 26 వ తేదీ నిర్వహిస్తారు.గెలుపొందిన వారికి మొదటి బహుమతి గా కుక్కర్, రెండవ బహుమతిగా కెటిల్,మూడవ బహుమతిగా మిల్టన్ లంచ్ బాక్స్ సెట్, ఇస్తామని అధికారులు స్పష్టం చేశారు.అక్టోబర్ నెల 25 వరకు పొడి చెత్త అందించ వచ్చునని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినఈవినూత్న అవకాశాన్ని గ్రామస్తులందరూవినియోగించుకుని తమ ప్రాంతాన్ని స్వచ్ఛంగా ఉంచుకోవాలనికోరారు.ఈ కార్యక్రమంలో , పంచాయతీ కార్యదర్శులు హుసేని స్వర్ణ గ్రామం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# యువ డాక్టర్లపై దేశ భవిష్యత్ ఆధారపడి ఉంది.

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. యువ వైద్యులపై దేశ భవిష్యత్ ఆధారపడి ఉందని, మంచి మార్గంలో పయనించి మీరు బాగుపడుతూ, సమాజ బాగుకోసం పనిచేయాలని నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులకు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి హితబోధ చేశారు.
బుధవారం నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో యువత భవిష్యత్ కు భరోసా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ నేను చాలా కళాశాలలకు వెళ్ళాను. ప్రాథమికంగా యువజన కార్యక్రమాలన్నీ అక్కడే జరిగాయి. కాబట్టి, ఈ రోజుల్లో నేను చాలా కళాశాలలకు వెళ్ళాను. సమాజంలో వైద్యుల స్థానం గొప్పది. యువత భవిషత్ కు భరోసా రాష్ట్రవ్యాప్త కార్యక్రమం. సమాజంలో, దేశంలో లేదా భవిష్యత్ తరంలో యువత పోషించే ప్రధాన పాత్ర యువతదే అన్నది అందరికీ తెలిసిన విషయమే. మీరు ప్రధాన పాత్ర పోషిస్తారు. దాదాపు 30 శాతం జనాభా యువత, ప్రతి ముగ్గురు లేదా నలుగురిలో ఒకరు మీరే జనాభాలో కొంత శాతం యువత ఉన్నారు, ఆ తర్వాత ప్రతి ముగ్గురు లేదా నలుగురిలో ఒకరు మీరే. కాబట్టి మీరు ఒక సమూహంగా... నేను మీకు చెప్పాలనుకుంటున్నాను, నా వృత్తిరీత్యా నేను ఒక వైద్యురాలును, మీకు తెలుసా, నేను నా ఎం బి బి ఎస్ ను మైసూరులో, నా పీజీ ఎండి రేడియాలజీని నెల్లూరులో పూర్తి చేశాను. నా ఫెలోషిప్ కూడా అక్కడే జరిగింది, కాబట్టి ఇదే నా వృత్తి. కాబట్టి, నేను నిజానికి ఇక్కడ రాజకీయ ప్రసంగం చేయడానికి రాలేదు. నేను చెప్పేది ఏమిటంటే, యువత ఇక్కడ ఒక ప్రధాన పాత్ర పోషిస్తుంది. కాబట్టి ఒక సమూహంగా మనం ఎలా మారాలి, మనం ఎలా కొత్తదనాన్ని తీసుకురావాలి, మనం చేసేది అదే, మీ భవిష్యత్తును మార్చగల సత్తా మీకే ఉంది. అవును, విషయం అదే. ఇది జరగాలిఅంటే కేవలం ప్రతిభ మాత్రమే ముఖ్యం కాదు. ప్రతిభ ముఖ్యం, ప్రస్తుత కాలంలో సాంకేతికత కూడా ముఖ్యం. అలాగే మనం చేసేది ఏమిటంటే, మీ భవిష్యత్తును, మీరు మార్చుకోగలరు, ఇది జరగాలి, కేవలం ప్రతిభ మాత్రమే ముఖ్యం కాదు. ప్రస్తుత కాలంలో సాంకేతికత కూడా ముఖ్యం, అలాగే



నాయకత్వం కూడా చాలా ముఖ్యం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
నాయకత్వం అంటే కేవలం ఎమ్మెల్యేగానో, ఎంపీగానో, ప్రధానమంత్రిగానో, రాష్ట్రపతిగానో ఉండటం మాత్రమే కాదు. ముఖ్యమైన విషయం ఏమిటంటే, యువతలో ఆ నాయకత్వ లక్షణాలు ఉండాలి. ఆ నాయకత్వ లక్షణాలు లేకుండా మనం ఏమీ చేయలేము. మీకు ఒక ఉదాహరణ ఇస్తాను. నేను నా పీజీ పూర్తి చేశాను. ఆ తర్వాత నాయకురాలు గా, ప్రజా ప్రతినిధి గా ఉంటున్నా అన్నారు. భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం లు యువత భవిష్యత్ కు భరోసా ఇచ్చే అనేక కార్యక్రమాలు చేస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకువాలని యువ వైద్యులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

# విద్యుత్ శాఖ ఏఈ పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు తోటి సిబ్బంది..

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా



గడివేముల మండల కేంద్రమైన విద్యుత్ శాఖలో ఏ.ఈ. గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఖలీల్ భాషా పదవి విరమణ కార్యక్రమానికి మండల నాయకులు విద్యుత్ శాఖ అధికారులు మరియు మండల అధికారులు వివిధ శాఖ సంబంధించిన సహచర తోటి స్నేహితులు బంధుమిత్రులు పాల్గొని ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఎస్. ఈ. శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కార్యక్రమం అనేది కచ్చితంగా ఉంటుంది అదేవిధంగా మన గడివేముల మండలం నిర్వహిస్తున్న ఖలీల్ అహ్మద్ ఆయన విధులు నిర్వహించిన తిరుపట్ల మండల నాయకులు సహచర సిబ్బంది గతంలో విధులు నిర్వహించిన నైపుణ్యతను మంచి చాకచక్యగా అందరి మన్ననలు పొంది ఇంత స్థాయికి ఎదిగి మన గడివేముల మండలానికి వచ్చి ఇక్కడ ఏ.ఈ విధులు నిర్వహించి అందరితో కలిసి మెలిసి మంచి పేరు పొందిన వారిలో ఒకరు విద్యుత్ మన మహమ్మద్ ఖలీల్. విద్యుత్ శాఖలో నిర్వహించాలంటే భయంతో ఎప్పుడూ ఏ సమయానికి ఎక్కడినుంచి ఫోన్లు వస్తాయో విద్యుత్ లైన్ అంతరాయం ఏర్పడినప్పుడు మొట్టమొదట విద్యుత్ శాఖ అధికారిని సంప్రదించి న ప్రతి ఒక్కరికి ఆయన అటు రైతులకైతేనేమి గ్రామానికి పల్లెల్లో విద్యుత్ అవగాహనపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ అందరి మన్ననలు పొంది ఈరోజు మన గడివేముల మండలంలో పదవి విరమణ పొందిన ఆయనకు తోటి సిబ్బంది సహజర బంధుమిత్రులు , ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు శాలువాలతో బొకెలతో సన్మానించరు. పదవి విరమణ పొందిన ఈరోజు నుంచి కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆరోగ్యంగా గడపాలని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల మాజీ అధ్యక్షులు వంగల శ్రీనివాస్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు బిడుదురు సీతారాంరెడ్డి, టిడిపి మండల కన్వీనర్ పంట దిలీప్ కుమార్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్యనారాయణ రెడ్డి, మధుసూదన్ గుప్తా, ఆర్ బి చంద్రశేఖర్ రెడ్డి, ఎమ్మార్వో వెంకటరమణ, తాసిల్దార్ వాసుదేవ్ గుప్తా, ఆయనతో కలిసి పని చేసిన ఉద్యోగస్తులు లైన్మెన్లు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు గడివేముల మండల ఇతర గ్రామాల రైతులు స్నేహితులు సిబ్బంది పాల్గొని విజయవంతంగా పదవి విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# కల్లూరులో రూ.1.20 కోట్లతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో నియోజకవర్గ





సమగ్ర అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. కల్లూరు అర్బన్ 37వ వార్డు పరిధిలో రూ.1 కోటి 20 లక్షల నిధులతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా భూమిపూజ నిర్వహించి, శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.
ఈ నిధులతో వార్డులోని నూతన ఈద్గా నుండి ప్రియా హోమ్స్ వరకు, అలాగే వీకర్ సెక్షన్ కాలనీ ఆటో స్టాండ్ నుండి రేడియో స్టేషన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు వంటి కనీస సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఏపీ విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కే. పార్వతమ్మ, వార్డు ఇన్‌ఛార్జ్ రాఘవేంద్ర, నాయకులు జవ్వాజి గంగాధర్ గౌడ్, కాసాని మహేష్ గౌడ్, ఏపీ కార్పొరేషన్ డైరెక్టర్ గంజాయి నాగముని, ఖాదర్, ఇమ్మనియేలు, పంచలింగాల రాజశేఖర్ రెడ్డి, సర్వేశ్వర రెడ్డితో పాటు మున్సిపల్ అధికారులు, ఎన్డీయే కూటమి పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొర్ర పంటపై క్షేత్ర దినోత్సవం,

నందవరం పల్లె వెలుగు సెప్టెంబర్ 30 నందవరం



మండలం గంగవరం గ్రామంలో అఖిల భారత పంట వైవిధ్యాల పథకం మరియు అఖిల భారత సమగ్ర చిరుధాన్యాల పరిశోధనా క్షేత్రాల కార్యక్రమాల కింద సాగు చేసిన కొర్ర పంటపై క్షేత్ర దినోత్సవం నిర్వహించారు. రైతు వేనుగోపాల్ పొలంలో సాగు చేసిన ూాూా-3159 (మహానంది) కొర్ర పంట కోతకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయి పరిశీలన, దిగుబడి అంచనా నిర్వహించారు.

రైతు వేనుగోపాల్ మూడు ఎకరాల్లో కొర్ర, ఒక ఎకరంలో అండుకొర్ర, ఒక ఎకరంలో ఊద సాగు చేశారు. ూాూా-3159 రకం సుమారు 85 రోజుల పంటకాలంతో, ఎకరాకు 11--12 క్వింటాళ్ల దిగుబడి వచ్చే అవకాశం ఉన్నట్లు క్షేత్రస్థాయి అంచనాలో గుర్తించారు.

ఈ సందర్భంగా , డాక్టర్ కె. తేజేశ్వరరావు, ప్రధాన



శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ూాూా), విజయనగరం.కృషి విజ్ఞాన కేంద్రం, బనవాసి కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ కే. రాఘవేంద్ర చౌదరి, డాక్టర్ ఎం. వెంకటరమణమ్మ, మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావ పరిస్థితుల్లో వరి పంటకు అధిక నీటి అవసరం ఉండటం వల్ల నీటి ఆదా, పంటల వైవిధ్యీకరణలో భాగంగా తక్కువ నీటితో సాగు చేయగల కొర్ర వంటి చిరుధాన్యాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ూాూా-3159 మహానంది వంటి స్వల్పకాలిక రకాలు తక్కువ కాలంలో మంచి దిగుబడిని ఇవ్వడంతో పాటు పశుగ్రాసంగా కూడా ఉపయోగపడతాయని తెలిపారు.

మినీర్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఎస్.కే. ఎం.డి. ఖాద్రి.., వ్యవసాయ అధికారి శ్రీమతి సరిత మాట్లాడుతూ, ఎల్‌నినో పరిస్థితుల్లో తక్కువ నీటితో సాగు చేయగల కొర్ర పంట రైతులకు అనుకూలమని తెలిపారు. రైతులందరూ తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ మరియు ఈ-కేవైసీ పూర్తి చేసుకోవాలని సూచించారు.

రైతు వేనుగోపాల్ మాట్లాడుతూ, కొర్ర పంటకు సుమారు 85 రోజుల పంటకాలం పూర్తయిందని, కోత ప్రారంభించామని తెలిపారు. ఎకరాకు సుమారు రూ.4,000--5,000 మాత్రమే సాగు ఖర్చు అయిందని, భూమికి వివిధ సేంద్రియ/ఖనిజ పదార్థాలతో పాటు రాక్ ఫాస్ఫేట్ వినియోగించినట్లు తెలిపారు. పురుగుమందులు, ఇతర రసాయనాలపై ప్రత్యేకంగా ఖర్చు చేయలేదని, పంట బాగా పొడవుగా మరియు దట్టంగా ఉండటం వల్ల పక్షుల నష్టం కూడా తక్కువగా ఉందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, విజయనగరం పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ కే. తేశ్వర్ రావు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, నంద్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం. వెంకటరమణ, శాస్త్రవేత్తలు డాక్టర్ కే. డాక్టర్ కె. సతీష్ బాబు., వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు వేనుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్య కారణాలే ఆత్మహత్యలకు కారణం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 30: అనారోగ్య కారణాల కారణంగానే ఇరువురు భార్యాభర్తలు ఆత్మహత్యలు చేసుకునేందుకు పరిస్థితులు దారి తీశాయని తెలుస్తోంది. బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న ఈర్ణ పాడు గ్రామంలో భార్యాభర్తల అయిన ఉప్పరి గోపాల్,రమణమ్మ మంగళవారం ఉరి వేసుకుని ఆత్మహత్యలకు పాల్పడిన ఉదంతం గ్రామస్తులను కలచివేస్తుంది. గోపాల్ భార్య రమణమ్మ చాలా కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ ఉందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. ఇంట్లో ఎవరు దిక్కు లేకపోవడంతో భర్త గోపాల్ ఆమెకు అన్ని తానే సేవలు చేస్తూ వస్తున్నాడు. భార్య ఆరోగ్యం విషయంలో ఎలాంటి ఎదుగుదల లేకపోవడంతో గోపాల్ మానసికంగా కృంగిపోతూ ఉండేవాడని తెలుస్తోంది. ఈ విషయంపై గోపాల్ జీవితంపై విరక్తి చెంది మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని ఉంటాడని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. అయితే తాను చనిపోతే తన భార్యకు ఎవరు దిక్కు లేకుండా పోతారని గోపాల్ గ్రహించినట్లుగా తెలుస్తోంది. తనతో పాటు తన భార్యను కూడా తీసుకొని వెళ్లాలని గోపాల్ నిర్ణయించుకున్నట్లుగా భావించి ఉంటాడని ప్రజలు అనుకుంటున్నారు. ముందుగా తన భార్యకు ఉరివేసి, తాను కూడా ఆత్మహత్య చేసుకుని ఉంటాడని గ్రామంలో చర్చ జరుగుతూ ఉంది. ఈ సంఘటన మంగళవారం ఉదయమే జరిగి ఉంటుందని, సన్నిహితులు కొందరు దంపతుల ఇల్లు వాకిలి వేసి ఉండటంతో సాయంత్రం వాకిలి తెరవడంతో ఇరువురు ఉరివేసుకొని మరణించారు అన్న దృశ్యం కంటబడింది. మంగళవారం రాత్రి ఈ సంఘటన వెలుగులోకి రావడంతో పోలీసులు హుటా హుటిన ఈర్ణ పాడు గ్రామానికి చేరుకున్నారు.

శవాలను పోస్టుమార్టం నిమిత్తం నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బుధవారం పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం భార్యాభర్తల మృతదేహాలను ఈర్నపాడు గ్రామానికి తరలించారు. దంపతులకు శివకుమార్ ఒకడే కొడుకు కాగా, ఢిల్లీలో మిలిటరీ లో పనిచేస్తున్నాడని తెలుస్తోంది. భార్యాభర్తలు అనారోగ్యాల కారణంగానే ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని ఉంటారని కొడుకు శివకుమార్ ఫిర్యాదు చేశాడని ఎస్సై జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# చెన్నై నుండి తిరుపతికి క్యాన్సర్ బాధితుడు కార్తీక్

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 30: బ్లడ్


TIRUMALA TIRUPATI DEVASTHANAMS
SRI VENKATESWARA INSTITUTE OF MEDICAL SCIENCES
TIRUPATI - 517 507.
OUT-PATIENT CARD
N.R.I Ref.No.
Date : 29-09-2026 O.P.No.: MRO1591262/2
Mobile No.: 8247566040
Name : Mr Addakula Karthik/1545353
Age : Gender: 18 Y, 4 M, 10 D/Male
Sex : Payer Name: Self
1545353
Diagnosis:

క్యాన్సర్ వ్యాధితో చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బండి ఆత్మకూరు మండలం చిన్నదేవలాపురం గ్రామానికి చెందిన అడ్డాకుల కార్తీక్ తిరుపతి ఆసుపత్రిలో చేరాడు. గత ఐదు రోజులుగా చెన్నై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్తీక్ కు రక్త కణాల సంఖ్య తగ్గిపోవడం జరుగుతూ ఉంది. చెన్నై ప్రాంతంలో కార్తీక్ అవసరమయ్యే రక్తం అందుబాటులో లేకపోవడంతో అక్కడి వైద్యులు తిరుపతికి వెళ్ళమని సూచించారు. మంగళవారం రాత్రి చెన్నై నుండి డిశ్చార్జి అయిన కార్తీక్ ను తీసుకొని తండ్రి రామయ్య రాత్రి శ్రీ వెంకటేశ్వర ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఆసుపత్రిలో చేరాడు. కార్తీక్ ను పరీక్షించిన వైద్యులు, రక్త కణాలు పెరగాలంటే రక్తం బాగా అవసరం ఉంటుందని, బయట వ్యక్తులను ఎవరినైనా తీసుకొని వచ్చి రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుందని సూచించినట్లుగా తెలుస్తోంది. దీంతో దాతల నుండి రక్తం సేకరించేందుకు కార్తీక్ తండ్రి రామయ్య తిరుపతిలో బుధవారం సాయంత్రం రోడ్లు పట్టుకొని తిరుగుతున్నాడు. కార్తీక్ ఆరోగ్య విషయంలో మానవతా దృక్పథంతో ఆదుకుంటున్న బండి ఆత్మకూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ లెక్చరర్ ప్రసాద్ ఈ విషయంపై కూడా



స్పందించారు. తిరుపతిలో తనకు పరిచయం ఉన్న సన్నిహితులతో చ రవాణిలో సంప్రదించారు. కార్తీక్ ఆరోగ్య పరిస్థితి వారికి వివరించి దాతలు ఎవరైనా రక్తదానం చేసేందుకు సహాయం చేయాలని అర్థించారు. ఈ విషయంపై కొందరు దాతలు రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చినట్లుగా తెలుస్తోంది. మానవతా విలువలు నశిస్తున్న ఈ సమయాల్లో కార్తీక్ ఆరోగ్య పరిస్థితి విషయంలో వారి కుటుంబానికి సహకరిస్తున్న లెక్చరర్ ప్రసాదును అభినందించి తీరాల్సిందే. కార్తీక్ అనారోగ్య పరిస్థితి నుండి కో లుకునేందుకు దాతలు ఆర్థిక సహాయాన్ని అందజేస్తూనే ఉన్నారు.

# సుదీర్ఘకాలం పోలీస్ శాఖకు సేవలందించడం అభినందనీయం.

**- పదవి వీరమణ పొందిన ఏ ఆర్ ఎస్ ఐ ని సన్మానించిన సన్మానించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్. ఖాదర్ భాషా .**




పల్లె వెలుగు నంద్యాల క్రైమ్. నేడు నంద్యాల జిల్లా సాయుధ బలగాలలో విధులు నిర్వహిస్తున్న ఏ ఆర్ ఎస్ ఐ ఎం. వెంకటరమణ పదవీ విరమణ కానున్న సందర్భంగా నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆధ్వర్యంలో పదవివిరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ముందుగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ కుటుంబ వివరాలను, పిల్లల చదువులు, ఉద్యోగ స్థితిగతులను గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ మాట్లాడుతూ ఏ ఆర్ ఎస్ ఐ 43 సంవత్సరాలు బాధ్యతాయుతంగా, క్రమశిక్షణతో సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పనిచేసి పోలీసు సిబ్బంది పదవివీరమణ పొందడం అభినందనీయమన్నారు. కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.అనంతరం శాలువ, పూలమాలతో సత్కరించి బహుమతిని అందజేయడం జరిగింది.

**ఎం.వెంకటరమణ ఏ ఆర్ ఎస్ ఐ వివరాలు**

1983లో జిల్లా సాయుధ బలగాల పోలీస్ శాఖలో కానిస్టేబుల్ గా నియామకం పొంది 2008 హెడ్ కానిస్టేబుల్ గా 2026 లో ఏ ఆర్ ఎస్ ఐ గా ప్రమోషన్ తీసుకోవడం జరిగింది. ఈయన సుమారు 43 సంవత్సరాలు జిల్లా పోలీసు శాఖకు సేవలందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు ఏ ఆర్ డీఎస్పీ శ్రీనివాసరావు , స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి , ఆర్ ఐ సురేష్ , ఆర్.ఎస్.ఐ హర్షవర్ధన్ రెడ్డి , జిల్లా పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ స్వామి నాయక్ ,రిటైర్డ్ అయిన వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి కృషి చేయాలి- బిసి రాజారెడ్డి

బనగానపల్లె, సెప్టెంబర్ 30, పల్లెవెలుగు ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి కొత్తగా



ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లు ఆయా పాఠశాలల అభివృద్ధితోపాటు విద్యాభివృద్ధికి కృషి చేయాలని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్, అరుణ భారతి సాహితీ సంస్థ అధ్యక్షులు బిసి రాజారెడ్డి సూచించారు. బుధవారం పట్టణంలోని రాజారెడ్డి కార్యాలయంలో మండలంలోని ఇల్లూరు కొత్తపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన నషిమూన్, ప్రాథమిక పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన వలి, మాజీ సర్పంచ్ రామిరెడ్డి ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైన విద్యా కమిటీ చైర్మన్ లు మర్యాదపూర్వకంగా బిసి రాజారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా బిసి రాజారెడ్డి మాట్లాడుతూ విద్యా కమిటీ చైర్మన్ లు ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులను సమన్వయం చేసుకొని ఆయా పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోట్లాది రూపాయల నిధులు ఖర్చుష చేస్తూ విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పిస్తుందన్నారు. ప్రభుత్వం పాఠశాలల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత విద్య కమిటీ చైర్మన్ లపై ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది విద్యార్థులు చేరేలా చూడాలన్నారు.




విద్య ఎంత అభివృద్ధి చెందుతే సమాజం అంత బాగుపడుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గోధుల సుదర్శన్ రెడ్డి, సురేష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బాల నాయుడు, చిలకల రాజు, కాసిం, కిట్టు, సుబ్బరామయ్య పాల్గొన్నారు.

# భిక్షాటన చేసి నిరసన తెలిపిన వీఆర్ఏలు

బనగానపల్లె , సెప్టెంబర్ 30, పల్లెవెలుగు వీఆర్ఏలు భిక్షాటన చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు బుధవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం నుండి పెట్రోల్ బంకు కూడలి వరకు వీఆర్ఏలు భిక్షాటన చేస్తూ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 13 రోజులుగా వీఆర్ఏ లు దీక్ష చేస్తున్న ప్రభుత్వం తమ సమస్యలపై పట్టించుకోవడం లేదన్నారు.భిక్షాటన చేపట్టి నిరసన తెలిపారు. తమ సమస్యల తీవ్రతను ప్రభుత్వానికి తెలియజేసేందుకే ఈ నిరసన చేపట్టామని వీఆర్ఏలు తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు . ఏపీ వీఆర్ఏల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షులు నారాయణ వీఆర్ఏల సమ్మెకు మద్దతు తెలిపారు

తెలంగాణ తరహాలో పే స్కేలు అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్ఏలకు 70 శాతం ప్రమోషన్లు కల్పించాలని, నామినీ వీఆర్ఏలకు ఒకేసారి సెటిల్‌మెంట్ ద్వారా నియామక అవకాశం కల్పించాలని, 60 ఏళ్లు పైబడిన వీఆర్ఏల కుటుంబ సభ్యులకు ఉద్యోగావకాశం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇకనైనా స్పందించి సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ సంఘం ఉపాధ్యక్షులు తలారి సుబ్రహ్మణ్యం, నాయకులు కే. హరిబాబు, తలారి ప్రసాద్,తలారి మధుశంకర్, లక్ష్మీకాంత్ ,మహేంద్ర, మనోహర్, వీఆర్ఏలు పాల్గొన్నారు.

# స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి ప్రజలు సహకరించాలి

**-జిల్లా పంచాయతీ అధికారి**

బనగానపల్లె, సెప్టెంబర్ 30, పల్లెవెలుగు స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి ప్రజలు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆర్. ఈ.వి. పణి కుమార్ నాయక్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని నందవరం, నందివర్గం గ్రామాలలో స్వచ్ఛపదంలో భాగంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా పంచాయతీ అధికారి ఆర్. ఈ.వి. పణి కుమార్ నాయక్ , డిప్యూటీ ఎంపీడీవో బి సురేంద్రనాథ్ యాదవ్ పాల్గొని గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు.స్వచ్ఛ పదంలో భాగంగా క్లాప్ మిత్రులకు( పారిశుధ్య కార్మికులకు) ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి సన్మానించారు.గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించడం, చెత్తను వేరు చేసి సక్రమంగా నిర్వహించడం వంటి అంశాలపై అధికారులు సూచనలు చేశారు. గ్రామాల పరిశుభ్రతకు క్లాప్ మిత్రులు చేస్తున్న సేవలను అధికారులు అభినందించారు. ప్రజలు కూడా పారిశుధ్య కార్యక్రమాల్లో భాగస్వాములై స్వచ్ఛ గ్రామాల నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు డి మహేశ్వరయ్య, కె. గురు ప్రసాద్ , స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



# షాది ఖానాకు బీసీ జేఆర్ పేరు తొలగించాలి

## -మాజీ ఎమ్మెల్యే కాటసాని




బనగానపల్లె, సెప్టెంబర్ 30, పల్లెవెలుగు షాది ఖానాకు బీసీ జేఆర్ పేరును తొలగించాలని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి డిమాండ్ చేశారు బుధవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదీ ఖానాకు, షాపింగ్ కాంప్లెక్స్ కు దేశ నాయకుల పేర్లు పెట్టకుండా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేరును పెట్టుకోవడం దారుణం అన్నారు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. 2018లో షాదిఖానకు జీవో నెంబర్ 77 ఇచ్చారని కోటి రూపాయలు నిధులు మంజూరైనట్లు జీవో ఇచ్చారని నిధులు మంజూరు చేయలేదన్నారు. నిధులు మంజూరైనట్లు మంత్రి తెలపడం సమంజసం కాదన్నారు. మంత్రి బిసి నియోజకవర్గాన్ని తను ఒక్కడే అభివృద్ధి చేసినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని, ఎమ్మెల్యేగా ఎన్నికైన ప్రతి ఒక్కరూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పనులు చేస్తారని తెలిపారు.తను ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేశానని తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లు ,సచివాలయాలు, ఆర్ బి కే కేంద్రాలు, హెల్త్ కేంద్రాలు, ఓహెచ్ఆర్ ట్యాంకులు నిర్మించినట్లు తెలిపారు. పట్టణంలో అండర్ డ్రైనేజీ ఏర్పాటు చేయడం లేదని డ్రైనేజీ కం సిసి రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పనుల మంజూరులో, ఎస్టిమేషన్ లో ఎక్కడ అండర్ డ్రైనేజీ అని లేదన్నారు.

# కేసీ కెనాల్‌లో ఈతకు వెళ్లవద్దు: ప్రమాదాల నివారణకు జీఎన్ఆర్ హాస్పిటల్ హెచ్చరిక బోర్డుల ఏర్పాటు




పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కేసీ కెనాల్‌లో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక గాయత్రి ఎస్టేట్‌లోని జీఎన్ఆర్ హాస్పిటల్ (కుమార్ జేఎన్ఆర్ హాస్పిటల్) ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల కెనాల్‌లో నీటి ప్రవాహం పెరిగిన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రాణనష్టం జరగకుండా ఉండేందుకు కెనాల్ గట్టు పరిసరాల్లో ప్రత్యేక హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కెనాల్‌లో నీటి వేగం అధికంగా ఉండడం వల్ల ఈత రాని పెద్దలు, చిన్నారులు కెనాల్‌లోకి దిగడం ప్రమాదకరమని స్పష్టం చేశారు. కెనాల్‌లో ఈత కొట్టేందుకు ప్రయత్నించవద్దని, ప్రమాదాల బారిన పడకుండా తమ ప్రాణాలను రక్షించుకోవాలని సూచించారు. ముఖ్యంగా పిల్లలను కెనాల్ వైపు వెళ్లకుండా తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు కోరారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ సేవా కార్యక్రమాన్ని స్థానికులు ప్రశంసించారు.

# దసరా ధమాకాపై అవగాహన

బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 30: స్వచ్ఛ రథం కార్యక్రమంలో భాగంగా దసరా ధమాకా కింద 10 కేజీల కంటే పైన పొడిచెత్త ఇవ్వబడిన కుటుంబాలకు ప్రత్యేకంగా



కూపన్లు ఇవ్వడం జరుగుతుందని బండి ఆత్మకూరు డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి పేర్కొన్నారు. బుధవారం పార్నపల్లె గ్రామంలో హరిత రాయబారులకు ఈ విషయంపై అవగాహన కల్పించారు. అక్టోబర్ ఆఖరు నాటికి ఎస్ డబ్ల్యూ పిసి షెడ్లు ఉన్న ప్రాంతాలలో 1000 కేజీల వర్మి కంపోస్టు ఉత్పత్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో ఆదేశించారు. పార్లపల్లి గ్రామంలో ఇంటింటా తిరిగి పొడి చెత్త సేకరణ విషయంలో మహిళలకు అవగాహన కల్పించారు. 10 కేజీల కంటే ఎక్కువగా చెత్త ఇవ్వబడిన కుటుంబాలకు ప్రత్యేకంగా కూపన్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. అక్టోబర్ నెల ఆఖరిలోగా కూపన్లన్నింటిని లక్కీ డ్రా తీసి ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. పార్నపల్లి గ్రామానికి అక్టోబర్ 6న స్వచ్ఛరతము వస్తుందని, గ్రామస్తులు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకొని పొడి చెత్తను అందజేయడంలో సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి అభ్యర్థి చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి పంచాయతీ కార్యదర్శి జ్యోతి తో పాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.ఐ

# బుగ్గ రాముడికి ఘన సన్మానం




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల టౌన్ నందమూరి నగర్ నందు గల యేసుప్రభు నామ ధ్యాన మందిరం నందు ఏర్పాటు చేసిన సువార్త స్వస్థత సభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ప్రతినెల చివరి బుధవారం రోజున ఏర్పాటు చేస్తున్న ఈ సువార్త స్వస్థత సభకు నన్ను ముఖ్యఅతిథిగా ఆహ్వానించిన పాస్టర్ పాల్ కిషోర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని ఆయన అన్నారు. అదేవిధంగా నందమూరి నగర్,వై.యస్.ఆర్ నగర్ నందు పాస్టర్ అసోసియేషన్ సభ్యులు అందరూ కలిసి బుగ్గరాముడు ని ఘనంగా సత్కరించారు

# నిరుపేద కుటుంబానికి జనసేన ఆర్థిక సహాయం

## రూ.10 వేలు అందజేసిన జనసేన నేత మల్లికార్జున



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం ఆర్ఎస్ గాజులపల్లె గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద వ్యక్తి కుటుంబానికి జనసేన నాయకుడు నల్లబోతుల మల్లికార్జున ఆర్థిక సహాయం చేశారు. బుధవారం బాధితుని నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.కష్టకాలంలో ఆదుకోవడానికి ముందుకు వచ్చే జనసైన నాయకుడు మరో అడుగు ముందుకువేసారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ బాధితుడి వైద్య ఖర్చుల నిమిత్తం జనసేన పార్టీ తరఫున రూ.10 వేలు అందజేశారు. త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితంలోకి రావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జనసేన పార్టీ తరుపున ఏ పదవి ఆశించకుండా నిస్వార్థంగా ప్రజల కోసం ఎప్పుడు ముందుంటారన్నారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ప్రజా శ్రేయస్కారమే తమ ధ్యేయంగా ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు బోనాసి ప్రసాద్ ,అలగాని సురేష్ గౌడ్, బోయ నరసయ్య, వెంకటేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పోరుమామిళ్ల మెయిన్ రోడ్డులో డివైడర్ పనులపై అయోమయం..

-ప్రజల భద్రతపై ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆందోళన

-బస్టాండ్ నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు డివైడర్ పనులు ఎందుకు నిలిపివేశారంటూ ప్రశ్నలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 30 ( పల్లె వెలుగు): వైయస్సార్ కడప జిల్లా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ పరిధిలోని మెయిన్ రోడ్డులో జరుగుతున్న రోడ్డు, డివైడర్ పనులపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బస్టాండ్ సమీపం నుంచి వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు డివైడర్ పనులు మధ్యలోనే నిలిచిపోవడంపై అధికారులు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఈ మార్గానికి ఇరువైపులా పాఠశాలలు, కళాశాలలు ఉండటంతో విద్యార్థులు, ప్రజల రాకపోకలను దృష్టిలో పెట్టుకుని డివైడర్ అభివృద్ధి పనులు చేపట్టాలని వారు కోరుతున్నారు.డివైడర్ మధ్యభాగంలో చెత్తాచెదారం



పేరుకుపోవడంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. అలాగే సాయిబాబా ఆలయం సమీపంలో డివైడర్‌కు తగిన క్రింది భాగం సపోర్ట్ లేకుండా నిర్మించారు. చిన్నపాటి వాహనం ఢీకొన్నా డివైడర్ కిందపడే ప్రమాదం ఉంది.అధికారులు నాణ్యతను పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. రాజధాని వైపు వెళ్లే ప్రధాన రహదారిగా ఉన్న ఈ మార్గంలో అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ సభ్యులు గంగన్న, ఫణి రావు, ప్రవీణ్, సాగర్ కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పెండింగ్ పనులను పూర్తి చేసి ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రహదారి కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ ల సమస్యలు పరిష్కరించాలి.

రుద్రవరం. పల్లె వెలుగు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో



పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ భాగ్యలక్ష్మి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 19 ఏళ్లుగా పనిచేస్తున్న తమకు నెలకు కేవలం రూ. 5745 వేతనం మాత్రమే ఇస్తున్నారని, కుటుంబ పోషణ కష్టంగా మారినందున కనీస వేతనం రూ. 26,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. అక్రమ తొలగింపులను అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని, 7500 మ్యాన్ డేస్ విధానాన్ని రద్దు చేసి 3 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఎఫ్.టి.ఇ వర్తింపజేయాలని కోరారు. అలాగే పెండింగ్ లో ఉన్న జూన్ నెల జీతం ఇవ్వాలని, విధి నిర్వహణలో మరణించిన లేదా అంగవైకల్యం పొందిన వారి కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియాతో పాటు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. వీటన్నింటితో పాటు యాప్ ల వినియోగానికి కొత్త మొబైల్స్, 5జిబి సిమ్ కార్డ్స్, క్యాష్ లెస్ హెల్త్ కార్డులు, పదోన్నతులు, మండల స్థాయి బదిలీ సౌకర్యం కల్పించాలని కోరుతూ, తమ న్యాయమైన డిమాండ్లను అక్టోబర్ 5వ తేదీ లోపు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెకు దిగుతామని వివిధ గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రభుత్వాన్ని కోరారు.

# ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం

- అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, కమిషనర్ చల్లా ఓబులేసు
- పోలీసులకు తుది పోలింగ్ కేంద్రాల జాబితా అందజేత

పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ : కర్నూలు నగర పాలక సంస్థ సాధారణ



ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దామని అడిషనల్ ఎలక్షన్ అథారిటీ, నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అన్నారు. బుధవారం కౌన్సిల్ హాల్లో డీఎస్పీ కె.వి. రాఘవేంద్రతో పాటు నగర పరిధిలోని సీఐలు, ఎస్ఐలతో ఆయన సమావేశమయ్యారు. ఇటీవల విడుదల చేసిన తుది పోలింగ్ కేంద్రాల జాబితాను పోలీసు అధికారులకు అందజేశారు. పోలింగ్ కేంద్రాలను సాధారణ, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మకంగా మూడు కేటగిరీలుగా విభజించి వివరాలను అందజేయాలని కోరారు. నగరంలో 487 పోలింగ్ కేంద్రాల పరిధిలో 4,79,861 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా భద్రతా ఏర్పాట్లను ముందుగానే పరిశీలించి, అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు, ర్యాంపులు, విద్యుత్ దీపాలు తదితర అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు పోలీసు శాఖ తరఫున అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో సీఐలు చంద్రబాబు నాయుడు, పి. శేషయ్య, బి.వి. విక్రమసింహా, జి. మారుతి శంకర్, ఎస్ఐలు మోహన్ కిషన్ రెడ్డి, యస్. నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్యాస్ డెలివరీలో అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు.

-వినియోగదారులకు అవగాహన కల్పించాలి: ఆర్డీవో అరుణ దేవి.





ఆదోని (పల్లె వెలుగు): గ్యాస్ డెలివరీ సమయంలో వినియోగదారుల నుంచి నిర్ణయించిన ధరలకు మించి అదనపు మొత్తాలు వసూలు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదోని డివిజన్ ఆర్డీవో అరుణ దేవి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కౌతాళం మండలంలోని గ్యాస్ గోడౌన్‌ను తహసీల్దార్, సీఎస్‌డీటీ, డీఐఓలతో కలిసి ఆర్డీవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్యాస్ నిల్వలు, సరఫరా విధానం, వినియోగదారులకు డెలివరీ ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించారు. దీపం పథకం లబ్ధిదారులకు గ్యాస్ సరఫరా, డెలివరీ సమయంలో చెల్లించాల్సిన ధరలు, అనుమతించబడిన ఛార్జీలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నిర్ణయించిన ధరలకు మించి వినియోగదారుల నుంచి అదనపు ఛార్జీలు వసూలు చేస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం యరిగిరి, కౌతాళం గ్రామాల్లో దీపం పథకం లబ్ధిదారులతో ఆర్డీవో మాట్లాడి గ్యాస్ వినియోగం, డెలివరీ ధరలు, అనుమతించబడిన ఛార్జీలపై అవగాహన కల్పించారు. గ్యాస్ సరఫరాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

రీ సర్వే పనుల పరిశీలన

అనంతరం కౌతాళం గ్రామంలో ఫేజ్--6లో కొనసాగుతున్న రీ సర్వే గ్రాండ్ ట్రూతింగ్ (జీటీ) పనులను ఆర్డీవో అరుణ దేవి తహసీల్దార్, సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. రీ సర్వే పనుల పురోగతి, నాణ్యత, అమలు తీరుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# రెవెన్యూ లక్ష్యాల సాధనకు సమన్వయంతో పనిచేయాలి.

**బకాయిల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వివిధ రెవెన్యూ ఆర్జించే శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన ప్రగతి, బకాయిల వసూళు ్లు, శాఖల మధ్య సమన్వయం తదితర అంశాలపై కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవెన్యూ వసూళ్ళు పై సమావేశం నిర్వహించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి శాఖకు నిర్దేశించిన త్రైమాసిక రెవెన్యూ లక్ష్యాలు, ఇప్పటివరకు సాధించిన పురోగతి, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లక్ష్యాల సాధనకు చేపడుతున్న చర్యలు, ఎదురవుతున్న సమస్యలను శాఖల వారీగా సమగ్రంగా సమీక్షించారు. రెవెన్యూ బకాయిల వసూళ్లకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, నిర్ణీత లక్ష్యాలను సాధించేలా అధికారులు సమర్థవంతంగా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ద్వారా రెవెన్యూ వసూళ్లను మరింత మెరుగుపరచాలని,



అమలు ప్రక్రియలో ఎదురయ్యే అంతరశాఖ సమస్యలను పరస్పర సమన్వయంతో పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సర లక్ష్యాల సాధనకు స్పష్టమైన కార్యాచరణ వ్యూహంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. సమావేశంలో అధికారులు తమ శాఖలకు




సంబంధించిన త్రైమాసిక రెవెన్యూ లక్ష్యాలు, సాధించిన ప్రగతి, బకాయిల వసూళ్ల పరిస్థితి, అంతర్ శాఖ సమన్వయ సమస్యలు, ప్రస్తుత సంవత్సర లక్ష్యాల సాధనకు చేపడుతున్న చర్యలు తదితర అంశాలను జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమీక్ష సమావేశానికి కమర్షియల్ ట్యాక్స్, పోలీస్, మైన్స్ అండ్ జియాలజీ, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, ట్రెజరీ అండ్ అకౌంట్స్, లీగల్ మెట్రాలజీ, రిజిస్ట్రేషన్, విద్య, రవాణా, ప్రజా రవాణా, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ శాఖలకు చెందిన అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతోనే కర్నూలు అభివృద్ధి: మంత్రి టీజీ భరత్

**-రూ.లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
**-కర్నూలును స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతాం: పరిశ్రమల శాఖ మంత్రి**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు నగరాన్ని పూర్తిస్థాయి స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి ఎన్డీయే కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు. బుధవారం సాయంత్రం నగరంలోని 17, 18 వార్డులతో పాటు పలు ప్రాంతాల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న తాగునీరు, రహదారి విస్తరణ తదితర పనులకు ఆయన శాస్త్రోక్తంగా భూమిపూజ చేసి, పైలాన్లను ఆవిష్కరించారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి పెద్దపీట

17వ వార్డు చాణక్యపురి కాలనీలో 1,000 కిలోలీటర్ల సామర్థ్యమున్న భారీ ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు మంత్రి శ్రీకారం చుట్టారు. అలాగే చాణక్యపురి కాలనీ, లక్ష్మి గార్డెన్స్, జోహరాపురం ప్రధాన రహదారి పొడవునా 160 ఎంఎం డయా హెచ్‌డీ పైప్‌లైన్ పనులతో పాటు, 18వ వార్డు జోహరాపురంలో 160 ఎంఎం, 110 ఎంఎం పైప్‌లైన్, సంప్ నుంచి కేసీ కెనాల్ బ్రిడ్జి వరకు 315 ఎంఎం డయా పైప్‌లైన్ నిర్మాణ



పనులను ప్రారంభించారు.

రూ.82 లక్షలతో రహదారుల విస్తరణ, కాలిబాట నిర్మాణం కర్నూలు మెడికల్ కాలేజ్ గేట్ సమీపంలో రూ.82 లక్షల వ్యయంతో చేపట్టనున్న పలు మౌలిక వసతుల పనులకు మంత్రి పైలాన్‌ను ఆవిష్కరించారు. ఇందులో భాగంగా మెడికల్ కాలేజ్ గేట్ నుంచి పాషా మసీదు వరకు పాదచారుల కాలిబాట నిర్మాణం, అమీలియా ఆసుపత్రి నుంచి ఉల్చాల రోడ్డు విస్తరణ, సుంకేసుల రోడ్డులోని విజయనగర్ కాలనీ వరకు రహదారి విస్తరణ పనులను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ అభివృద్ధి ప్రస్థానంలో ప్రజలు భాగస్వాములై ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, ఎస్ఈ రమణమూర్తి, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రఘు, ఈఈ మనోహర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు పరమేష్ యాదవ్, గున్న మార్క్, రామాంజనేయులు, పద్మలత రెడ్డి, నాయకుడు అబ్బాస్ తదితర అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి ఆవిష్కరణ ఎప్పుడు?

కీసర: భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ ప్రదాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు నోచుకోకపోవడంపై నాగారం--రాంపల్లి చౌరస్తా పరిధిలో చర్చ జోరందుకుంది. విగ్రహాన్ని ఏర్పాటు చేసి రోజులు గడుస్తున్నా.. అధికారికంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించకపోవడంపై స్థానికులు, అంబేద్కర్ అభిమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. నాగారం ప్రాంతంలో రాజకీయంగా పలుకుబడి ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నప్పటికీ.. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు మాత్రం ఎందుకు చొరవ చూపడం లేదనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలు, రాజకీయ కార్యక్రమాలు, సభలు, సమావేశాలకు సమయం కేటాయించే నాయకులకు.. రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని అధికారికంగా ఆవిష్కరించేందుకు సమయం దొరకడం లేదా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అంబేద్కర్ అంటే కేవలం ఒక విగ్రహం కాదని.. కోట్లాది మంది ప్రజలకు




రాజ్యాంగ హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం అందించిన మహనీయుడని స్థానికులు గుర్తుచేస్తున్నారు. అలాంటి మహానుభావుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆవిష్కరణ కార్యక్రమాన్ని వాయిదా వేయడం పట్ల వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముహూర్తం ఎప్పుడు?

విగ్రహం ఏర్పాటు చేసిన వారు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆవిష్కరణ తేదీని ప్రకటించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అంబేద్కర్‌కు తగిన గౌరవం దక్కేలా ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించాలని కోరుతున్నారు.

**రాజకీయాలకు ప్రాధాన్యం.. అంబేద్కర్‌కు ఎందుకు ఆలస్యం?**

విగ్రహం సిద్ధంగా ఉంది.. ఆవిష్కరణకు ముహూర్తం ఎప్పుడు? ప్రజాప్రతినిధులు స్పందించేది ఎప్పుడు? నాగారం--రాంపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణపై నెలకొన్న సందిగ్ధతకు తెరదించి, తేదీని ప్రకటించాలని స్థానికులు కోరుతున్నారు.

# రాయలసీమను ప్రపంచ ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా అడుగులు

నంద్యాల, సెప్టెంబర్ 30: రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో చేపట్టిన 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్--రాయలసీమ రైజింగ్' కార్యక్రమానికి నంద్యాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి ఇండోర్ స్టేడియం వరకు భారీ ట్రాక్టర్ ప్రచార ర్యాలీని మంత్రి ఎన్ఎండీ ఫరూక్, కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ ప్రారంభించారు.

ర్యాలీ నూనెపల్లె, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, టెక్కె మార్కెట్ యార్డు మీదుగా ఇండోర్ స్టేడియానికి చేరుకుంది. అనంతరం నిర్వహించిన డ్రోన్ ప్రదర్శనలో రాయలసీమ ఉద్యాన సంపద, ఆధునిక సాగు విధానాలు, రైతుల ఆదాయ వృద్ధి, భవిష్యత్ ఉద్యాన అభివృద్ధిని ఆకాశంలో కాంతి విన్యాసాలతో ఆవిష్కరించారు.

**రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగానికి ఊతం**

రైతులకు మెరుగైన ఆదాయ అవకాశాలే లక్ష్యం: మంత్రి ఫరూక్

రాయలసీమలోని 10 జిల్లాల్లో సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో ఉద్యాన రంగాన్ని అభివృద్ధి చేసే ప్రణాళిక చేపట్టినట్లు మంత్రి ఎన్ఎండీ ఫరూక్ తెలిపారు. మామిడి, డ్రాగన్ ఫ్రూట్, జామ, సపోటా తదితర పంటలకు ప్రాంతంలో అనుకూల పరిస్థితులు ఉన్నాయని చెప్పారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని రైతులకు సూచించారు.

**అంతర్జాతీయ ఉద్యాన కేంద్రంగా రాయలసీమ**

మూడు సంవత్సరాల్లో మరో 50 వేల హెక్టార్లకు సాగు విస్తరణ: కలెక్టర్

రాయలసీమను అంతర్జాతీయ స్థాయి ఉద్యాన ఉత్పత్తుల కేంద్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. నంద్యాల జిల్లాలో ప్రస్తుతం 49 వేల హెక్టార్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని, మరో మూడు సంవత్సరాల్లో అదనంగా 50 వేల హెక్టార్లకు విస్తరించనున్నట్లు చెప్పారు.

రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల్లో రూ.40 వేల కోట్లు ప్రభుత్వ పెట్టుబడిగా, రూ.60 వేల కోట్లను ప్రైవేట్ భాగస్వామ్యంతో సమీకరించేలా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు. కోల్డ్‌చైన్, ప్రాసెసింగ్, ప్యాకేజింగ్, మార్కెటింగ్, ఎగుమతుల మౌలిక వసతులను బలోపేతం చేయనున్నట్లు తెలిపారు.

**అక్టోబర్ 2న మదనపల్లెలో ప్రారంభం**

15 క్లస్టర్లుగా విభజించి మూడు దశల్లో అమలు

అక్టోబర్ 2న మదనపల్లెలో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్--రాయలసీమ రైజింగ్' కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. నంద్యాల జిల్లాను 15 క్లస్టర్లుగా విభజించి మూడు దశల్లో ఉద్యాన అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు.



## ప్రధానమంత్రి మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని రెడ్ క్రాస్ జన ఔషధీ ఆధ్వర్యంలో ఘనంగా సేవ సేతు అభియాన్ కార్యక్రమం.

పల్లె వెలుగు నంద్యాల రూరల్. నంద్యాల ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలోని మాత శిశు



సంరక్షణ వార్డులోని కాన్ఫరెన్స్ హాల్ నందు గౌరవ ప్రధానమంత్రి జన్మదిన పురస్కరించుకొని చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు నంద్యాల రెడ్ క్రాస్ జన ఔషధీ ఆధ్వర్యంలో సేవా సేతు అభియాన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ ఇన్చార్జి సూపరిండెంట్ డాక్టర్ చిట్టిబాబు ముఖ్య అతిథులుగా హాజరవ్వగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కమిటీ సభ్యులు ఉస్మాన్ భాష ఫార్మసిస్టు ఇంద్రజ హాస్పిటల్స్ సిబ్బంది, పేషంట్ అటెండెన్స్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజలకు తక్కువ ధరలకు మందులు అందించాలని లక్ష్యంతో జన ఔషధీ మెడికల్ షాపులను ప్రారంభించారని దీని ద్వారా మార్కెట్ ధర కంటే దాదాపు 50 నుంచి 70% తక్కువకి మందులు అత్యంత క్వాలిటీతో లభించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నిరుపేద రోగులకు దాదాపు 3 వేల రూపాయల విలువైన జన ఔషది మందులను ఉచితంగా పంపిణీ చేయడంతో పాటుగా ప్రతి ఒక్కరికి పండ్లు బిస్కెట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ డిఎఫ్ఓ అబ్దుల్లా, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమ్మెలో పాల్గొన్న వీఆర్ఏలకు సొంత నిధులతో అన్నదానం కార్యక్రమం నిర్వహించిన దేశం సత్యనారాయణరెడ్డి.

గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా గడివేముల మండలం వీఆర్ఏలు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏ , జేఏసీ వారి ప్రధాన



డిమాండ్ లను ప్రధాన డిమాండ్లు పే స్కేల్ అమలు: వీఆర్ఏలకు అర్హతను బట్టి తగిన పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ పదోన్నతులు: అర్హులైన వీఆర్ఏలకు వీఆర్వోగా ( వీఆర్వో ) లేదా గ్రేడ్-2 వీఆర్వోలుగా పదోన్నతులు కల్పించాలి. లి కారుణ్య నియామకాలు నామినీలు: వీఆర్ఏల వారసులకు/నామినీలకు వెంటనే ఉద్యోగ అవకాశాలు కల్పించి రెగ్యులర్ చేయాలి. ్గత హామీల అమలు: ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని కోరుతూ వివిధ ప్రాంతాల్లో నిరసనలు, సహాయ నిరాకరణ చేపట్టారు.

వీఆర్ఏల సమ్మె మరియు నిరసనలకు సంబంధించిన తీస్కుని వాటిని అమలు చేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ సమ్మెలో పాల్గొన్న వీఆర్వోలకు లకు వంట వార్పు కార్యక్రమం లో భాగంగా సహాయ సహా కారాలు చేసిన గడివేముల ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు దేశం సత్య నారాయణ రెడ్డి అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించరు. ఈ సందర్భంగా వీఆర్ఏలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని కోటకొండ, ఢీ.కొట్టాల, యల్లా వత్తుల, శ్రీరంగాపురం, కె కొత్తూరు చిన్నయ్య స్వామి చెంచుగూడెం గ్రామాలలో బుధవారం ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మనోజ, రవణమ్మ, రాజ్యలక్ష్మి,రాణి, లలితమ్మ, జి రాణి , భూలక్ష్మి, రాజేశ్వరి



మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో తల్లులకు ఇచ్చే ఆహారంలో పోషక పదార్థాలు ఉంటాయని అన్నారు. సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వ తేదీ వరకు నిర్వహించే అంగన్వాడి ఉత్సవాలలో భాగంగా అంగన్వాడీలో చేసే సేవల గురించి తల్లులు పిల్లలు తినే పోషక ఆహారం గురించి అందులో ప్రోటీన్స్ ఐరన్ ఉండే ఆహార పదార్థాల గురించి తల్లులకు వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలో ఇస్తున్న ఆహార పదార్థాల గురించి కిట్ల గురించి తల్లులు అంగన్వాడి సెంటర్లో పొందుతున్న సేవలు గురించి తల్లులు వారి అభిప్రాయాలను వివరించారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆయాలు మరియు తల్లులు చిన్నారులు పాల్గొన్నారు.

## టి లింగందిన్నె పాఠశాల కమిటీ చైర్మన్ గా కమ్మరి రాఘవాచారి.



రుద్రవరం. పల్లె వెలుగు : మండలంలోని టి లింగందిన్నె పాఠశాల కమిటీ చైర్మన్ గా కమ్మరి రాఘవాచారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం నిర్వహించిన పాఠశాల కమిటీ ఎన్నికల్లో విద్యార్థులు తల్లిదండ్రులు చైర్మన్ కమ్మరి రాఘవాచారి, వైస్ చైర్మన్ గా మందలూరి నాగ పద్మలత, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఉపాధ్యాయులు మండల టిడిపి ఉపకన్వీనర్ మీసాల లక్ష్మీ నరసయ్య( అలియాస్ చిన్నకృష్ణ,) దస్తగిరి రెడ్డి, సాగునీటి సంఘం చైర్మన్ కురవ వెంకట నరసింహులు, జీడి ప్రభాకర్ జీడి ఇప్పి ఓబులేసు, మధ్యాహ్న భోజనం ఏజెన్సీ నిర్వాహకులు మద్దిలేటయ్య తదితరులు పాల్గొన్నారు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com